ఈనాడు
కాకినాడ

మంగళవారం సెప్టెంబరు 1, 2026

అవినీతి కనెక్షన్లు!

నిఘా

ఈనాడు, కాకినాడ: మున్సిపాల్టీలకు ఆదాయాన్ని పెంచే ప్రధాన వనరుల్లో ప్రైవేటు కుళాయి పన్నులు కీలకం. ఇళ్లకు సాధారణ కుళాయి కనెక్షన్ల ద్వారా నీటిని సరఫరా చేసి అందరికీ ఒకేలా పన్ను విధిస్తారు. అదే బహుళ అంతస్తులు, వాణిజ్య భవనాల్లకైతే వినియోగించిన పరిమాణం బట్టి ఉంటుంది. ఇక్కడే మామూళ్లు తీసుకొని సిబ్బంది నిబంధనలకు నీళ్లొదులుతున్నారు. మీటర్లు అమర్చాల్సిన భవనాలను సాధారణ కనెక్షన్ల కేటగిరీలో చూపించి నామమాత్రపు పన్నులతో కాకినాడ నగరపాలక సంస్థ (కేఎంసీ) ఆదాయానికి గండి కొడుతున్నారు.

గాంధీనగర్‌లోని ఓ భవనంలో ఏడాదిగా పనిచేయని నీటి మీటరు

☛ కేఎంసీ పరిధిలో సుమారు 47 వేల ప్రైవేటు కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో 8 వేల వరకు నీటి మీటరు కేటగిరీలో ఉన్నాయి. ఇంకా ఎక్కువే ఉండాల్సివున్నా నేతల ఒత్తిళ్లు, సిబ్బంది మామూళ్లతో సాధారణ కుళాయి పన్నులతోనే సరిపెట్టేస్తున్నారు.

☛ జీ+2 భవనాలు, అంతకుమించి అంతస్తులున్న నివాసాలకు, వాణిజ్య భవనానికి తప్పనిసరిగా నీటి మీటరు అమర్చాలి. ప్రతి వెయ్యి లీటర్ల వినియోగానికి రూ.30 చొప్పున లెక్కిస్తూ నెలకు రూ.200 తగ్గకుండా పన్ను వేయాలి.

☛ కార్పొరేషన్ రికార్డులు పరిశీలిస్తే భారీ వాణిజ్య సముదాయాలు, బహుళ అంతస్తుల భవనాలకు సాధారణ కనెక్షన్ల మాదిరే నెలకు రూ.100 వసూలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కో భవనం నుంచి ఏడాదికి రూ.1200-2,400 వరకు కేఎంసీ నష్టపోతుంది.

గతేడాదిగా నీటి పన్ను తక్కువగా వసూలయ్యే ప్రాంతాలివీ..

వార్డు	వసూలు శాతం
22	26
26	30
11	45
21	47
16	48
17	49

కొన్ని ఉదంతాలు ఇలా

● 34ఎ, 34బి వార్డుల్లోని రెండు అసెస్‌మెంట్లలో జీ+3 అంతస్తులున్న భవనాలకు నాన్ మీటర్ కేటగిరీలో పన్ను వేస్తున్నారు. ● 19ఎ వార్డులో శ్రీరాములు పేరిట ఉన్న జీ+3 భవనానికి సాధారణ కుళాయి కనెక్షన్ కిందనే చూపించారు. ● కొమ్మిరెడ్డి వీధిలోని జీ+3 నివాసం, వాణిజ్య దుకాణం ఉన్న భవనానికి ఏడాదికి రూ.1200 పన్ను వేస్తున్నారు. దీనికి రూ.3600 వేయాలి. ● బర్మాకాలనీలో జీ+2 నివాసం వాణిజ్య కేటగిరిలో ఉన్నా నాన్ మీటర్ కింద పన్ను వల్ల ఏటా రూ.2400 కోల్పోవాల్సి వస్తోంది.

మీటరు పాడైతే అంతే..

☛ కొన్ని వాణిజ్య సముదాయాల్లో నీటి మీటర్లు పాడైనా బాగుచేయకుండా గతంలో వేసిన బిల్లే కట్టించుకుంటున్నారు. ☛ గాంధీనగర్‌లో సుమారు 23 మీటర్లు పాడయ్యాయి. వాటికి నామమాత్రపు పన్నులతోనే సరి. 2019 నుంచి 2023 మధ్య కాలంలో ఇచ్చిన కనెక్షన్లకు 2024-25 నుంచి పన్ను విధిస్తున్నారు.

☛ పాడైన వెంటనే నోటీసులిస్తున్నామని, బాగు చేయకుంటే రెట్టింపు పన్ను వేస్తున్నామని చెబుతున్నా ఎక్కడా ఆ పరిస్థితి లేదు.

రామలింగేశ్వరునికి పుష్పాభిషేకం

దుర్గాడ శివాలయంలోని రామలింగేశ్వర స్వామికి శ్రావణమాసం సోమవారం సందర్భంగా పుష్పాభిషేకం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.
– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఖర్చు చేశారా.. కాజేశారా?

రూ.44 లక్షలకు వినియోగపత్రాలు ఇవ్వని తహసీల్దార్లు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాల మరమ్మతులు, ఆధునికీకరణకు కేటాయించిన నిధులకు లెక్కాపత్రం లేదు. ఏడాది కాలంగా చేసిన ఖర్చులకు వినియోగ పత్రాలు(యూసీ) ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆగ్రహించి, నోటీసులు జారీ చేశారు. ఆగస్టు 19న కలెక్టరేట్ నుంచి 17 తహసీల్దారు కార్యాలయాలకు నోటీసులు పంపినా, ఒక్కరే స్పందించడం గమనార్హం. నిధులు నిబంధనల ప్రకారం వినియోగించారా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కేటాయింపులు ఇలా..

▶ జిల్లాలో 21 తహసీల్దార్ కార్యాలయాలు ఉండగా, 18 చోట్ల మరమ్మతులకు రూ.44 లక్షలు కేటాయించారు.

▶ కిర్లంపూడి, ఏలేశ్వరం, కోటనందూరుకు రూ.5 లక్షలు చొప్పున, యు.కొత్తపల్లికి రూ.3లక్షలు ఇచ్చారు.

▶ కాకినాడ గ్రామీణం, సామర్లకోట, తాళ్లరేవు, గొల్లప్రోలు, కరప, పెదపూడి, కాజులూరు, గండేపల్లి, తుని, శంఖవరం, తొండంగి, రౌతులపూడికి రూ.2లక్షలు చొప్పున, కాకినాడ అర్బన్, ప్రత్తిపాడుకు రూ.లక్ష చొప్పున నిధులు జమ చేశారు.

▶ ఈ మండలాల్లో కొన్నిచోట్ల నిధులు ఇచ్చేనాటికి ఉన్న తహసీల్దార్లు ప్రస్తుతం లేరు. కొంత మంది ఉద్యోగ విరమణ చేశారు. మరి కొందరు ఉద్యోగోన్నతులు పొందారు.

▶ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా.. కలెక్టరేట్‌లో వివిధ పద్దుల కింద ఉన్న నిధులకు వడ్డీల రూపంలో వచ్చే సొమ్మును మరమ్మతులకు కేటాయించారు.

▶ వినియోగించిన వాటికి లెక్కాపత్రం లేకపోవడం ఏంటని, నిధులను సక్రమంగా ఖర్చు చేస్తే, సంబంధిత పత్రాలు ఎందుకు ఇవ్వడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

సౌకర్యాల కల్పనకు..

తహసీల్దార్ కార్యాలయాల్లో కనీస సదుపాయాలు లేకపోవడం, శిథిలావస్థకు చేరడంతో ఆయా సౌకర్యాలు కల్పించాలని గత కలెక్టర్ ఏడాది కిందట కలెక్టరేట్ నిధి నుంచి రూ.44 లక్షలు తహసీల్దారు కార్యాలయాల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. పనులు పూర్తయిన వెంటనే ఖర్చులకు సంబంధించిన వినియోగపత్రాలు ఇవ్వాలని ఆదేశించినా ఏడాదిగా పెడచెవిన పెట్టారు. యూసీలు సమర్పించకపోవడంతో అసలు ఈ సొమ్ములు ఖర్చు చేశారా? ఏ పనులు చేపట్టారు? లక్ష్యం నెరవేరిందా? పక్కదారి పట్టాయా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కలెక్టర్ ఆదేశించినా.. ఎందుకు వీటిని ఇవ్వలేదనే అనుమానం తలెత్తుతుంది. ఆగస్టు 31లోగా యూసీలు ఇవ్వకపోతే సెప్టెంబరు ఒకటిన జిల్లా రెవెన్యూ అధికారి ఎదుట తహసీల్దారు కార్యాలయ అధికారులు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఒకరి నుంచి మాత్రమే స్పందన వచ్చింది. మిగిలిన వారిపై ఏం చర్యలు తీసుకుంటారో చూడాలి.

జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా రామారావు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా విజయనగరంలో పనిచేస్తున్న వీటీ రామారావు నియమితులయ్యారు. గత రెండు నెలలుగా ఆ పోస్టులో ఇన్‌ఛార్జిగా రాబర్ట్‌పాల్ వ్యవహరించారు.

డీపీటీవోగా రమేష్

సాంబమూర్తినగర్(కాకినాడ): జిల్లా ప్రజా రవాణా అధికారి(ఇన్‌ఛార్జి)గా కె.రమేష్ నియమితులయ్యారు. ఈయన నెల్లూరు నుంచి ఇక్కడకు బదిలీ అయ్యారు. కాకినాడలో ఇన్‌ఛార్జి డీపీటీవోగా పనిచేస్తున్న ఎంయూవీ మనోహర్ తూర్పుగోదావరి జిల్లా డీపీటీవోగా బదిలీ అయ్యారు.

నీ చూపు.. వారి జీవితానికి దారిచూపు

కాకినాడ సమీపంలోని ఉప్పాడకు చెందిన నూకరాజు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. కంటి చూపు పూర్తిగా మందగించడంతో ఆసుపత్రికి వెళ్లారు. బాదం బాలకృష్ణ ఐబ్యాంకు వారు సేకరించిన రెండు కార్నియాలను ఆపరేషన్ చేసి అమర్చారు. ఇప్పుడు బాగా కనిపించడంతో పాటు, ఆటోడ్రైవర్‌గా తిరిగి ఉపాధి పొందగలుగుతున్నారు.

విజయవాడకు చెందిన యువతికి గతంలో అక్షరాలు సక్రమంగా కనిపించడం లేదని ఆసుపత్రికి వెళ్లింది. చికిత్స పొందినా ఫలితం లేకపోయింది. దీంతో కార్నియాలు అమర్చాలని చెప్పారు. ఐ బ్యాంకు వారు సేకరించిన కార్నియాలు ఆపరేషన్ చేసి అమర్చడంతో ఇప్పుడు చక్కగా చదువుకోగలుగుతోంది.

కార్నియాలను సేకరిస్తున్న బాదం బాలకృష్ణ ఐబ్యాంకు నిపుణులు

న్యూస్‌టుడే, గాంధీనగర్

మనిషి చనిపోయాక నేత్రాలు దానం చేస్తే మరో ఇద్దరికి చూపును ప్రసాదిస్తాయి. వాటిని కార్నియల్ అంధులకు అమర్చడం ద్వారా కారుచీకట్లు కమ్ముకున్న వారి జీవితాలకు వెలుగు లభించే అవకాశం ఉంది.

నేత్రదానంతో పలువురికి కొత్త జీవితం

ఉమ్మడి జిల్లాతోపాటు, పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల వాసులకు సేవ లందించే లక్ష్యంతో కాకినాడ ఎన్‌ఎఫ్‌సీఎల్ రోడ్డులో 2006లో బాదం బాలకృష్ణ ఐబ్యాంకును స్థాపించారు. దీని ద్వారా ఎందరో అంధులకు వెలుగులు ప్రసాదించారు. సుమారు 70వేలకు పైగా నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాలు స్వచ్ఛందంగా సేకరించారు. ఇప్పటివరకు 8040 కార్నియాలను సేకరించి, కార్నియల్ అంధత్వ నివారణకు ఉపయోగించారు.

ప్రత్యేక ఐ బ్యాంకులు..

✦ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా కాకినాడలో లకంసాని వీరిన్ మానస్ రెడ్‌క్రాస్ ఐ బ్యాంకును 2024లో ప్రారంభించారు. 548 కార్నియాలు సేకరించి, కార్నియల్ అంధులకు దృష్టిని ప్రసాదించారు. నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా అవగాహన కల్పిసున్నారు.

సేకరణ ఇలా...

నేత్రదానం.. వ్యక్తి మరణానంతరం మాత్రమే జరుగుతుంది. మృతిచెందిన 4-6 గంటల్లోపే కార్నియాను సేకరించాలి. కంటి నల్లగుడ్డుపైన ఉండే పొర(కార్నియా)ను శిక్షణ పొందిన టెక్నీషియన్లు 15 నిమిషాల్లో తీసి భద్రపరుస్తారు. అనంతరం వాటికి వివిధ పరీక్షలు నిర్వహించి, ఎటువంటి లాభాపేక్ష లేని ఆసుపత్రులకు పంపించి కార్నియల్ అంధులకు దృష్టిని ప్రసాదిస్తారు. కంటి శుక్లాలు(కేటరాక్ట్) ఆపరేషన్ చేయించుకున్నవారు, కళ్లజోడు పెట్టుకునేవారు, అన్ని వయస్సుల వారు నేత్రదానం చేయొచ్చు.

విస్తృత ప్రచారం కల్పిస్తున్నాం

ఆంధ్రప్రదేశ్‌ను కార్నియల్ అంధత్వం లేని రాష్ట్రంగా మార్చేందుకు రెడ్‌క్రాస్ పనిచేస్తుంది. ఈక్రమంలో మొదటిసారిగా కాకినాడలో రెడ్‌క్రాస్ ఐబ్యాంకును ప్రారంభించాం. ఇతర జిల్లాల్లోనూ కార్నియా కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేశాం. నేత్రదానానికి విస్తృత ప్రచారం చేస్తూ, అంధత్వ రహితంగా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.
-వై.డి.రామారావు, రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్

ఎవరైనా మరణిస్తే నేత్రదానం చేయదలచివారు ఈ నంబర్లకు సమాచారమిస్తే వైద్యసిబ్బంది వచ్చి కార్నియాలను సేకరిస్తారు.
బాదం బాలకృష్ణ ఐబ్యాంకు – 99897 99456, 94907 10666
లకంసాని వీరిన్ మానస్ రెడ్‌క్రాస్ ఐబ్యాంకు- 94913 13388

పెచ్చులూడుతున్న నిర్లక్ష్యం

జిల్లాలో చాలా వరకు పశువైద్యశాలల భవనాలు శిథిలస్థితికి చేరి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. అక్కడ పనిచేసే పశువైద్యులు, సిబ్బంది, జీవాలను తీసుకొచ్చే రైతులు భయాందోళనకు గురవుతున్నారు. గొల్లప్రోలు పశువైద్యశాల భవనం స్లాబు పెచ్చులూడి ప్రమాదకరంగా ఉంది. ఉన్నతాధికారులు మరమ్మతులు చేపట్టాలని సిబ్బంది కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

అమ్మాయిలు.. ఆత్మరక్షణ క్రీడలో అదుర్స్..

తైక్వాండోలో పతకాలతో సత్తా

న్యూస్‌టుడే, మసీదుసెంటర్(కాకినాడ)

ఆడపిల్లలకు ఆత్మరక్షణ విద్యలు ఎంతో అవసరం. ఏదైనా విపత్కర పరిస్థితుల్లో తమను రక్షించుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. మరోవైపు సాధనతో వారితో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. క్రమశిక్షణ అలవడుతోంది. అలా కాకినాడకు చెందిన యువతులు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తైక్వాండోలో శిక్షణ పొంది పతకాలతో సత్తాచాటుతున్నారు. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. జాతీయపోటీలకు ఎంపికయ్యారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

ప్రస్తుత రోజుల్లో బయటకు వెళితే అనేక ఘటనలు జరుగుతున్నాయి. ఆపద సమయంలో నన్ను నేను రక్షించుకునే విధంగా ఉండాలని అమ్మానాన్నలు ధనశ్రీ, శ్రీనివాస్ ప్రోత్సాహంతో శిక్షణలో చేరా. గత 8 ఏళ్ల నుంచి సాధన చేస్తున్నా. తొమ్మిది రాష్ట్రస్థాయి పతకాలు, ఒక జాతీయస్థాయి పతకం సాధించా. పోటీ పరీక్షలు రాసి మంచి స్థానంలో నిలవాలనేది నా ధ్యేయం. - యశ్విత, డిగ్రీ

ఆరోగ్యం.. ఆత్మవిశ్వాసం

డిగ్రీ పూర్తిచేశా. నాన్న శ్రీకాంత్, అమ్మ లక్ష్మి గృహిణి. ఆత్మరక్షణ, క్రీడలపై మక్కువతో గత 10 ఏళ్ల నుంచి తైక్వాండోలో శిక్షణ పొందుతున్నా. అంతకు ముందు చిన్నవిషయాలకు ఆందోళనగా ఉండేది. ప్రస్తుతం ఆరోగ్యంతో పాటు, ఆత్మవిశ్వాసం పెంపొందింది. సుమారు 10 రాష్ట్రస్థాయి పతకాలు, 3 జాతీయస్థాయి పతకాలు, యూనివర్సిటీ స్థాయిలో ఒక పతకం సాధించా. నాకు తెలిసిన విద్యను మరింత మంది అమ్మాయిలకు నేర్పిస్తా. పీఈటీ కావాలని కృషి చేస్తున్నా - వైష్ణవి, క్రీడాకారిణి

బ్లాక్ బెల్ట్‌లో థర్డ్ డాన్..

నాన్న అర్జునరావు తైక్వాండో కోచ్, అమ్మ ప్రియ గృహిణి. నాన్న ప్రోత్సాహంతో ఆత్మరక్షణ కోసం చిన్నతనం నుంచి నేర్చుకుంటున్నా. శిక్షణతో ధైర్యం, ఆత్మవిశ్వాసం అలవడింది. ఇప్పటివరకు సుమారు 35 రాష్ట్రస్థాయి పతకాలు, 5 జాతీయస్థాయి పతకాలు సాధించా. బ్లాక్ బెల్ట్‌లో థర్డ్ డాన్ పొందాను. పీడీ అవ్వాలనేది నా లక్ష్యం
- అఖిల, ఎంపీఈడీ

ఫలితం.. రావాలి నూరుశాతం

పదో తరగతి విద్యార్థులకు 'మిషన్ మార్చి'

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

పదోతరగతి పరీక్షల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని పాఠశాల విద్యాశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 'మిషన్ మార్చి' కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చింది. అందులో భాగంగా జడ్పీ, ప్రభుత్వ, పురపాలక, నగర పాలక సంస్థలు, ఏపీ మోడల్ స్కూల్స్, కేజీబీవీ, గురుకుల తదితర ప్రభుత్వ యాజమాన్య సంస్థల పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తోంది.

కాకినాడలోని గొడారిగుంట ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు

జిల్లాలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు **258**
పదో తరగతి విద్యార్థులు **17,870**
బాలికలు **9,041**
బాలురు **8,829**

గతేడాది పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కలిపి 28,289 మంది హాజరుకాగా 24,357 మంది ఉత్తీర్ణత సాధించారు. 3,942 మంది పరీక్ష తప్పారు. ఉత్తీర్ణతలో కాకినాడ జిల్లా 19వ స్థానంలో నిలచింది. ఈ ఏడాది రాష్ట్రంలో మెరుగైన స్థానం సాధించాలని లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ మిషన్ మార్చ్‌ను పక్కాగా అమలు చేస్తోంది.

☛ ఇందు కోసం రోజూ సాయంత్రం ఒక గంట సమయాన్ని ప్రత్యేక తరగతులక కేటాయిస్తున్నారు. ☛ ప్రస్తుతం పది చదువుతున్న విద్యార్థులకు గత ఏడాది తొమ్మిదో తరగతిలో పదో తరగతి సిలబస్‌ను బ్రిడ్జి కోర్సుగా బోధించారు. ఇప్పుడు 'మిషన్ మార్చి' ద్వారా మరింతగా సన్నద్ధం చేస్తున్నారు.

☛ మిషన్‌లో భాగంగా ప్రతి రోజు ఒక సబ్జెక్టులో 20 మార్కులకు పరీక్ష పెడతారు. దీని ఆధారంగా బాగా చదివే పిల్లలను షైనింగ్ స్టార్స్‌గా, వెనకబడిన విద్యార్థులను రైజింగ్ స్టార్స్‌గా విభజించి వారికి బోధన అందిస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

ప్రభుత్వ బడుల్లో నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ప్రతిరోజూ ఒక గంట అదనంగా బోధించేలా చర్యలు తీసుకున్నాం. వెనకబడిన వారిని ముందుకు తెచ్చేందుకు ప్రయత్నస్తున్నాం. తల్లిదండ్రులు సహకరించి ఈ ప్రత్యేక తరగతులకు పిల్లలు హాజరయ్యేలా చూడాలి.
- పి.రమేష్, డీఈవో

దారింతే.. దుమ్మంతే

రేయింబవళ్లు తిరుగుతున్న భారీ వాహనాలతో గ్రామీణ రహదారులు దుమ్ముతో నిండిపోతున్నాయి. రౌతులపూడి నుంచి బంగారయ్యపేట, శృంగవరం, శంఖవరం, నెల్లిపూడి మీదుగా కత్తిపూడికి, రౌతులపూడి నుంచి గిడజాం, ఎస్.అగ్రహారం మీదుగా తేటగుంటకు వాహనాల ప్రయాణం సాగుతోంది. రహదారులను ప్రభుత్వం ఓ పక్క బాగుచేస్తున్నా.. లారీల రవాణాతో మరో పక్క ఛిద్రమవుతూనే ఉన్నాయి. గుంతలమయంగా ఉన్న బీటీ రోడ్లను తడుపుతుండడంతో రహదారులు మరింత ధ్వంసమవుతున్నాయి. దారిని తడపకుంటే దుమ్ము రేగుతోంది. తడిపితే చిత్తడిగా మారుతున్న పరిస్థితిని వాహనదారులు ఎదుర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, రౌతులపూడి

వినతుల వెల్లువ

వృద్ధుల సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌కు వినతులు వెల్లువెత్తాయి. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై 322 అర్జీలు దాఖలు చేశారు. కలెక్టర్ హరేంధిరప్రసాద్, డీఆర్వో డీటీ నాయక్, ఆర్డీవోలు మల్లిబాబు, కృష్ణారావు, డ్వామా పీడీ మధుసూదన్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు అధికారి వేణుగోపాల్, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, డీఎల్‌డీవో వాసుదేవరావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంపై అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. వీటిపై సత్వరమే సమగ్ర విచారణ చేపట్టి గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

మతం మార్పించాడు.. నరకం చూపించాడు

▶ కాకినాడ ఎస్పీ కార్యాలయంలో భర్తపై మహిళ ఫిర్యాదు
▶ అతడి చేతిలో మరో అయిదుగురూ బాధితులేనని వెల్లడి

ఈనాడు, కాకినాడ: కాకినాడకు చెందిన పంచాయతీ రాజ్ ఏఈ టి.నూకరాజు కుటుంబం సామూహిక ఆత్మహత్య ఘటన మరువక ముందే మరో యువతి తాను కూడా తన భర్త ద్వారా బలవంతపు మతమార్పిడికి గురయ్యానని కాకినాడ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

తన కుమార్తె బాలరమ్య నుదుట బొట్టు పెడుతున్న తల్లిదండ్రులు

● జగన్నాథపురానికి చెందిన గౌస్ మొహిద్దీన్ తనను పెళ్లి చేసుకుని వేధింపులకు గురిచేయడమే కాక మరో అయిదుగురు హిందూ మహిళలను ఉచ్చులోకి లాగి సహజీవనం చేస్తూ మతమార్పిడికి పాల్పడ్డాడని అతని భార్య ఉమల్ ఖైర్ అలియాస్ బాలరమ్య ఆరోపించారు. సోమవారం భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్‌తో కలిసి ఎస్పీ బిందుమాధవ్‌కు ఫిర్యాదు చేశారు. మొహిద్దీన్ నుంచి రక్షణ కల్పించాలని, కఠినంగా శిక్షించాలన్నారు.

ఇష్టం లేకుండా మతం మార్పించి..

'నా పేరు శిరివూరి బాలరమ్య. జగన్నాథపురంలో డిగ్రీ చదువుతున్నప్పుడు మొహిద్దీన్‌తో పరిచయం. తల్లిదండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా మటన్ దుకాణం నడిపే మొహిద్దీన్‌ను ఎనిమిదేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నా. రెండు నెలలకే అతని వేధింపులు మొదలు.. బలవంతంగా మాతమార్పిడి చేయించి షేక్ ఉమల్ ఖైర్‌గా నా పేరు మార్చాడు. కుమార్తె పుట్టిన తర్వాత నన్ను తీవ్రంగా హింసించడంతో స్థానిక పెద్దలకు చెప్పినా అతనిలో మార్పులేదు. నేను చూస్తుండగానే అయిదుగురు మహిళలతో సహజీవనం చేశాడు. అడిగితే ఏడుగురిని చేసుకున్నా అడిగేవారు లేరని, దిక్కున్నచోట చెప్పుకోమని తీవ్రంగా కొట్టాడు. అతని నుంచి ఓసారి తప్పించుకుని వెళ్లినా వెతుక్కుంటూ వచ్చి కత్తులు దూశాడు. ఇతనికి భయపడి దూరంగా ఉంటున్న మా తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ రెండో అమ్మాయినీ వేధిస్తానని బెదిరించాడు. అతనితో సన్నిహితంగా తిరిగిన ఓ యువతిని కత్తితో గాయపర్చడంతో గతంలో 20 రోజులు రిమాండ్‌లో పెట్టి రౌడీషీట్ తెరిచారు. ఇటీవల మరో ఎస్సీ యువతిని వేధించగా ఆమె ఫిర్యాదుతో ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నాడు. దీంతో ధైర్యం చేసి ఫిర్యాదు చేయడానికి వచ్చాను.' అంటూ బాలరమ్య వాపోయారు.

● ఎస్పీ కార్యాలయం ఎదుటే తన తల్లితో నుదుటిపై బొట్టు పెట్టించుకుని తాను తిరిగి హిందూ మతంలోకి వచ్చినట్లు బాలరమ్య ప్రకటించారు.

● లవ్ జిహాద్‌ను తలపించేలా జరుగుతున్న బలవంతపు మతమార్పిడిలపై లోతైన దర్యాప్తు చేయాలని భాజపా నేత రామ్‌కుమార్ పోలీసులను కోరారు.

6న పిఠాపురంలో మెగా ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో భాగంగా ఈనెల 6న పిఠాపురం పాలిటెక్నిక్ కళాశాలలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ హరేంధిరప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన దీనికి సంబంధించిన ప్రచార గోడపత్రికను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఉదయం 9 గంటలకు ఈ మేళా ప్రారంభమవుతుందని, అభ్యర్థులు బయోడేటాతో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 85008 85866, 94407 56250 ఫోను నంబర్లను సంప్రదించాలని సూచించారు. naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

నేడు, రేపు 45 ఆర్టీసీ బస్సులు రద్దు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: పాయకరావుపేటలో జరిగే ముఖ్యమంత్రి సభకు ఆర్టీసీ బస్సులను తరలిస్తున్న నేపథ్యంలో సెప్టెంబరు 1, 2 తేదీల్లో రెండు రోజులపాటు 45 బస్సులను రద్దు చేస్తున్నట్లు కాకినాడ డిపో మేనేజర్ రమాలక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజుల్లో ప్రయాణికులు సహకరించాలని కోరారు.

WANTED DOCTORS
We Require Full time Specialist Doctors MD, MS or Diploma in a Reputed Hospital in Rajahmundry.
If Interested Please Contact:
Dr. Subhash
Bommana Hospitals
Rajahmundry
✆ 99665 30364

వెరికోస్ వెయిన్స్
ఉచిత శిబిరం
12 సెప్టెంబర్, 2026 (ఉ॥ 9 గం॥ నుంచి సా॥ 5 గంటల వరకు)
ఉచితం
డా. నితిన్ రిమ్మలపూడి
కన్సల్టేషన్ & వెనస్ డాప్లర్ స్కాన్
విలువ ₹ 5000/-
డెల్టా హాస్పిటల్స్
deltahospitals.com
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి.
రిజిస్ట్రేషన్ కోసం కాల్ చేయండి: 85230 44338

(c) eenadu

2న జనసేన యువజన విభాగం ఆవిష్కరణ సభ

పదివేల మందితో ద్విచక్రవాహన ర్యాలీ

పిఠాపురం, న్యూస్‌టుడే: జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు పండుగలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పిఠాపురంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా యువజన విభాగ ఆవిష్కరణ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆరోజు లోగో ఆవిష్కరణ ఉంటుందని, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వేడుకలు జరుగుతున్నాయన్నారు. కాకినాడ జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు కలిపి జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి ఆధ్వర్యంలో పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఆ రోజున 10 వేల మందితో చిత్రాడ నుంచి పిఠాపురం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించేందుకు జనసేన నేతలతో సమీక్షించినట్లు చెప్పారు. యువజన విభాగ ఆవిష్కరణ సభకు పదివేల మంది హాజరవుతారని, ఆ దిశగా స్థానిక సభ ప్రాంగణం సిద్ధమవుతుందన్నారు. కేరళ నుంచి పవన్ కల్యాణ్ దిశా నిర్దేశం చేస్తారని, ఆయన ప్రసంగాన్ని వీక్షించేందుకు భారీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జెన్‌జీ ఆశయాలకు తగ్గట్టుగా యువజన విభాగం పని చేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, మాజీ ఎమ్మెల్యే దొరబాబు, ఓదూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో సమీక్షిస్తున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

పిఠాపురం పురపాలక సంఘం

బహిరంగ వేలం నోటీసు

పిఠాపురం పురపాలక సంఘములో తేదీ: 09-09-2026న ఈ క్రింది చూపిన విధముగా బహిరంగ వేలములు నిర్వహించబడును.

క్ర.సం.	వివరము	వేలం నిర్వహించు సమయము	ధరావత్తు రూ.	పాటప్రారంభ రూ.
1	పిఠాపురం పురపాలక సంఘము చెందిన కుమారపురం హెల్త్ వార్డ్ ఆఫీస్ వద్దగల ఖాళీ స్థలములో మరియు అందలి ఖాళీ భవనము అనుభవించుటకు 3 సంవత్సరముల లీజుకు ఇచ్చుటకు	తేది: 09-09-2026 సమయం బుధవారం ఉదయం 11.00 గంటలకు	1,00,000/-	3,00,000/-

రాష్ట్ర ప్రభుత్వ గజిలేదా పై చూపిన బహిరంగ వేలం కార్యక్రమములో పాల్గొనగలరు. మిగతా విషయములు ఆఫీసు పనివేళల్లో రెవెన్యూ విభాగము నందు సంప్రదించగలరు.

సం/- యస్.టి.వి.రాజేశ్వరరావు
కమిషనర్, పిఠాపురం పురపాలక సంఘం

ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే

ఎమ్మెల్యే జ్యోతుల

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో తలపెట్టిన 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని జగ్గంపేట ఎమ్మెల్యే, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. తెదేపా జిల్లా కార్యాలయంలో సోమవారం నెహ్రూ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత కాంగ్రెస్, వైకాపా ప్రభుత్వాల హయాంలో సాగునీటి ప్రాజెక్టుల నిధులు దోచుకునేందుకు వినియోగించుకున్నారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు మాత్రం రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరందించే దిశగా కృషిచేస్తున్నారని వివరించారు. ఇందుకు వెలిగొండ ప్రాజెక్టే నిదర్శమని నెహ్రూ అన్నారు. జగన్ తన ప్రభుత్వంలో వెలిగొండకు కేవలం రూ. 981 కోట్లు మాత్రమే ఖర్చుచేసి ఇప్పుడు ఆ ప్రాజెక్టు క్రెడిట్ తనదేనని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. భోగాపురం విమానాశ్రయం విషయంలోనూ ఇలాగే వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో పోలవరం, రాజాని, ఇతర ప్రాజెక్టుల విషయంలోనూ ఇలాగే గగ్గోలు పెట్టడం ఖాయమని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులు ఉన్నప్పటికీ కృష్ణా, గోదావరి ఆయకట్టును కాపాడుకోగలుగుతున్నామంటే అది చంద్రబాబు ముందుచూపు వల్లే సాధ్యమైందని నెహ్రూ పేర్కొన్నారు. సమావేశంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నెహ్రూ

సత్యదేవుని సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యనారాయణ స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్ సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామిని దర్శించిన అనంతరం న్యాయమూర్తి దంపతులకు వేద పండితులు ఆశీస్సులు అందించారు. డిప్యూటీ కమిషనర్ బాబూరావు స్వామివారి చిత్రపటం, స్వామి ప్రసాదం అందించారు.

న్యాయమూర్తి జస్టిస్ రమేష్‌కు చిత్రపటం అందిస్తున్న డిప్యూటీ కమిషనర్ బాబూరావు

ప్రశ్నించాలి.. స్వతంత్రంగా ఆలోచించాలి

విద్యార్థులకు జయప్రకాష్ నారాయణ సూచన

గాంధీనగర్: విద్యార్థులు తమపై నమ్మకం పెంచుకోవడంతోపాటు, ప్రశ్నించే అలవాటును పెంపొందించుకోవాలని, ఏ అంశాన్నయినా లోతుగా అర్థం చేసుకుని స్వతంత్రంగా ఆలోచిస్తూ నేర్చుకునే విధానం అలవర్చుకోవాలని మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకే పరిధిలోని యూసీఈకేలో నూతనంగా ప్రవేశం పొందిన బీటెక్ విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రామ్‌ను సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసం, విమర్శనాత్మక ఆలోచనా విధానం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉన్నత విద్యతోపాటు భవిష్యత్తు వృత్తి జీవితానికి లాజికల్ థింకింగ్, క్రియేటివిటీ, ప్రాబ్లమ్ సాల్వింగ్ ఎబిలిటీస్ ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆసక్తులు గుర్తించి వారికి నచ్చిన రంగంలో నైపుణ్యం సాధించేలా ప్రోత్సహించాలని చెప్పారు. జేఎన్‌టీయూకే వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యలో క్రమశిక్షణ, ఆవిష్కరణలు, పరిశోధన, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. యూసీఈకే ప్రిన్సిపల్ కె. పద్మరాజు మాట్లాడుతూ కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా కార్యక్రమాలు, మౌలిక వసతులు, అదనపు పాఠ్య కార్యక్రమాలు, కెరీర్ అభివృద్ధి అవకాశాలను వివరించారు. వైస్ ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న జయప్రకాష్ నారాయణ

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	16,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	23,500
గటగట	21,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	20,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-21,000
కొత్త (పచ్చి) కాయ	20,000-21,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	257-00

రాజమహేంద్రవరం జైలులో సాధిక్

రేపు కస్టడీ పిటిషన్‌పై విచారణ

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య, అతని అల్లుడు జగదీశ్వర్‌రెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న సాధిక్‌ఖాన్‌ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో వేసిన పిటిషన్‌పై ఈ నెల 2న విచారణ జరగనుంది. సుమారు రెండు వారాల కిందట ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్‌లో అతడిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాకినాడ కోర్టులో ప్రవేశపెట్టగా ఈ నెల 3 వరకూ రిమాండ్ విధించారు. కొన్ని రోజులు కాకినాడ సబ్‌జైలులో ఉన్న సాధిక్‌ఖాన్‌ను భద్రతా కారణాల రీత్యా జైలు అధికారులు కోర్టు అనుమతితో మూడు రోజుల కిందట రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌కు తరలించారు. అతడిని కస్టడీకి ఇస్తే పూర్తిస్థాయిలో విచారణ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.

ఇంటి సరిహద్దు విషయంలో ఘర్షణ..

వృద్ధుడి హత్య

గొల్లప్రోలు: ఇంటి సరిహద్దు విషయంలో ఘర్షణ వృద్ధుడి హత్యకు దారి తీసింది. ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లప్రోలు మండలం చేబ్రోలు కొత్తపేట వీధిలో నివాసం ఉంటున్న ఉలవకాయల సత్తిబాబు అలియాస్ చినసత్తయ్య (65)కు పక్కనే నివాసం ఉంటున్న దూళిపూడి మహేష్‌కు కొన్నాళ్లుగా ఇంటి సరిహద్దు గోడ విషయంలో గొడవలు జరుగుతున్నాయి. సోమవారం రాత్రి మరోసారి గొడవ పడ్డారు. మహేష్ సత్తిబాబుని చేతులతో కొట్టగా కింద పడి స్పృహ కోల్పోయి కొంత సేపటికి మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పిఠాపురం సీఐ శ్రీనివాస్, ఎస్సై ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం తరలించారు. కేసు దర్యాప్తు చేస్తామని ఎస్సై చెప్పారు. సత్తిబాబుకు భార్య ఉన్నారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

ROSARB, ప్రాంతీయ కార్యాలయం (రాజమండ్రి)

5వ అంతస్తు, 36-7-14, కందూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి - 533102, ఆంధ్రప్రదేశ్, ఇండియా.
ఫోన్ : 0883-2490506, ఇమెయిల్ : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన

అనుబంధం IV-A (రూల్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతాలు యొక్క మొత్తములు వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో" మరియు "ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీత/లు / తనఖాదారు / హామీదారు/లు / తనఖా చేసిన ఆస్తులు, బకాయిలు / రిజర్వు ధర / ఈ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ గుత్తుల వీర వెంకట సత్యనారాయణ (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) తండ్రి : అన్నవరం, 2-35, రెడ్డివారిపాలెం, పనుపల్లి - 533 228, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్. **ఖాతా నెం. 06070500007108**
మొత్తం బకాయి : రూ. **1,42,27,025.48** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పి. నాయకంపల్లి రోడ్డు, భీమేశ్వర అవెన్యూస్ మరియు జ్యోతిర్మయి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమీపంలో ఉన్న సర్వే నెం. 3/3సి4లో ఎకరా 0.08 సెంట్లు మరియు సర్వే నెం. 3/4సి6లో ఎకరా 0.43 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : ఐ. వెంకటరమణ గారి భూమి; దక్షిణం : సి. హెచ్. వీరబాబు గారి భూమి; తూర్పు : ఐ. శ్రీనివాసులు గారి భూమి; పడమర : బండి దారి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 39,60,000/- ధరావత్తు : రూ. 3,96,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

2 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ జలదని వెంకట తేజ, తండ్రి : వెంకటేశ్వర్లు (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) 5-77, ఉండ్రాజవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. **ఖాతా నెం. 06070500007148**
మొత్తం బకాయి : రూ. **1,26,45,288.09** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం - గుడివాడ రోడ్డు సమీపంలో, పెద్దాపురం ఆర్.ఎస్.నెం. 2-2-16/2 (0.20 సెంట్లు) 2-2-16/2ఎ2 (0.30 సెంట్లు) మొత్తం ఎకరా 0.50 సెంట్లు విస్తీర్ణంలోని ఉన్న ఖాళీ స్థలం (ఈ ఆస్తి వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) హద్దులు : ఉత్తరం : బి. సుబ్బాయమ్మ & కె. రాములు గార్ల భూమి, దక్షిణం: పి వీరభద్రరావు గారి భూమి; తూర్పు : మహారాణి ధర్మ సత్రం భూమి; పడమర : రైతు వారి పుంత దారి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 19,80,000/- ధరావత్తు : రూ. 1,98,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 10,000/-

3 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ కర్రి రామారావు తండ్రి : వీరభద్రరావు (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) 2-51/2, కర్రి వారి వీధి, శంఖవరం గ్రామం, శంఖవరం మండలం, కాకినాడ జిల్లా - 533446.
ఖాతా నెం. 06070500008191
మొత్తం బకాయి : రూ. **1,42,76,589.43** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం - గుడివాడ రోడ్డు సమీపంలోని పెద్దాపురంలో, ఆర్.ఎస్. నెం. 247/2ఎ వద్ద ఎకరా 0.52 సెంట్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). దీని సరిహద్దులు: ఉత్తరం : ఉమ్మడి దారి; దక్షిణం : ఆర్.ఎస్. నెం. 246/1లో డి. రామబాబు మరియు ఇతరులకు చెందిన ఎకరా 0.48 సెంట్లు భూమి; తూర్పు : ఎం. విశ్వనాథం గారి భూమి; పడమర : వి. పద్మరాజు మరియు ఎం. వీరగణేష్ గార్ల భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 15,30,000/- ధరావత్తు : రూ. 1,53,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 10,000/-

4 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ మావిరెడ్డి దుర్గాప్రసాద్, తండ్రి : కృష్ణారావు (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) 4-158, గంగమ్మ మల్లి వీధి, వడిశలేరు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి - 533 294, ఆంధ్రప్రదేశ్.
ఖాతా నెం. 06070500007109
మొత్తం బకాయి : రూ. **1,42,56,773.60** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం పరిధిలోని పి. నాయకంపల్లి రోడ్డులోని భీమేశ్వర అవెన్యూస్ మరియు జ్యోతిర్మయి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమీపంలో ఆర్.ఎస్. నెం. 3/3సి2బి నందు ఎకరా 0.08 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం. 3/4సి4బి నందు ఎకరా 0.43 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : వై. కృష్ణ గారి భూమి; దక్షిణం : బి. శ్రీను గారి భూమి; తూర్పు : ఐ. శ్రీనివాస్ గారి భూమి; పడమర : బండి దారి. స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం ఎకరా 0.51 సెంట్లు. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 39,60,000/- ధరావత్తు : రూ. 3,96,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

5 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ మోటుపల్లి వీర గణేష్, తండ్రి : సత్యనారాయణ (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) డి.నెం. 1-180, శ్రీనివాస నగర్, మారేడుబాక గ్రామం, మండపేట మండలం, కోనసీమ జిల్లా - 533436.
ఖాతా నెం. 06070500008272
మొత్తం బకాయి : రూ. **1,44,50,257.39** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీ కర్రి సూర్యనారాయణ, తండ్రి : శ్రీ రాఘవ (ఋణగ్రహీత) 1-57, పోస్టాఫీస్ వీధి, పి. వేమవరం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా - 533440. **ఖాతా నెం. 06070500008274**
మొత్తం బకాయి : రూ. **1,44,30,296.64** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం - గుడివాడ రోడ్డు సమీపంలోని ఆర్.ఎస్.నెం. 247/2ఎ వద్ద గల ఎకరా 1.00 సెంట్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : ఉమ్మడి దారి; దక్షిణం : ఇతరుల భూమి; తూర్పు : కె. రామారావు గారి భూమి; పడమర : వి. పద్మరాజు గారి భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 29,25,000/- ధరావత్తు : రూ. 2,93,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

6 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ పలని వీరభద్రరావు, తండ్రి : విశ్వనాథం (లేటు) (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) # 4-307, బసవేశ్వర గుడి వీధి, గొర్రిపూడి, కరప మండలం, తూర్పు గోదావరి - 533468, ఎ.పి.
ఖాతా నెం. 06070500007145
మొత్తం బకాయి : రూ. **1,26,47,337.76** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీ సురుకుర్తి గోవిందు తండ్రి : దేవనంద, (ఋణగ్రహీత) 14-2-7/48, గుబ్బాలవారి వీధి, రామచంద్రాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533255. **ఖాతా నెం. 06070500013459**
మొత్తం బకాయి : రూ. **1,41,99,777.15** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : ఐటమ్ 1: కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం పట్టణంలోని వివేకానంద మున్సిపల్ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఆర్.ఎస్.నెం. 2-2-16/2ఎ1 వద్ద ఎకరా 0.30 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : గొరపాటి వారి భూమి; దక్షిణం : కె. రాములు గారి భూమి; తూర్పు : జి. మహాలక్ష్మి గారి భూమి; పడమర : పుంత.
ఐటమ్ 2: కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం పట్టణంలోని వివేకానంద మున్సిపల్ ప్రాథమిక పాఠశాల సమీపంలో, ఆర్.ఎస్.నెం. 2-2-16/2ఎ1 వద్ద ఎకరా 0.20 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : జె. వెంకట తేజ గారి భూమి; దక్షిణం : ఇతరుల భూమి; తూర్పు : మహారాణి ధర్మ సత్రం భూమి; పడమర : పుంత. ఈ స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం ఎకరా 0.50 సెంట్లు. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 19,80,000/- ధరావత్తు : రూ. 1,98,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 10,000/-

7 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ పోతుల గోవిందు, తండ్రి : చక్రం, (ఋణగ్రహీత) 1-62, గొల్లప్రోలు, కాకినాడ జిల్లా - 533445. **ఖాతా నెం. 06070500010885. శ్రీ మద్రి పుల్లయ్య** (హామీదారు మరియు ఆస్తికి యజమాని) 28-4-19/1, ఆదూరి వారి వీధి, కాకినాడ - 533001.
మొత్తం బకాయి : రూ. **1,18,98,655.41** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, వాలు తిమ్మాపురం గ్రామం & పంచాయతీ పరిధిలోని సూరంపాలెం రోడ్డుకు సమీపంలో ఆర్.ఎస్.నెం. 93/1బి1లో ఉన్న ఎకరా 1.00 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు : ఉత్తరం : ఇతరుల భూమి; దక్షిణం : వై. గోవిందు గారి భూమి; తూర్పు : ఎ. సింహాద్రి గారి భూమి; పడమర : ఎ. సింహాద్రి గారి భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 48,60,000/- ధరావత్తు : రూ. 4,86,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

8 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ రుద్రారపు భాస్కర వీర వెంకట సుబ్బారావు, తండ్రి : రుద్రారపు సత్యనారాయణ, (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) 19-1-363/1, లెక్చరర్స్ కాలనీ, పెద్దాపురం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533437. **ఖాతా నెం. 06070500007062.**
మొత్తం బకాయి : రూ. **1,42,33,889.58** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీమతి రుద్రారపు నాగలక్ష్మి, భర్త : రుద్రారపు భాస్కర వీర వెంకట సుబ్బారావు (ఋణగ్రహీత & ఆస్తికి యజమాని) 19-1-363/1, లెక్చరర్స్ కాలనీ, పెద్దాపురం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533437. **ఖాతా నెం. 06070500007085**
మొత్తం బకాయి : రూ. **1,42,33,889.58** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
3) చావా మణికంఠ స్వామి, తండ్రి : వీరబాబు, (ఋణగ్రహీత) డి.నెం. 5-30, నాగూరు వీధి, వడిశలూరు, రంగంపేట, తూర్పు గోదావరి, ఎ.పి. - 533294. **ఖాతా నెం. 06070500007096**
మొత్తం బకాయి : రూ. **90,29,770/-** (**దీ. 02.03.2024** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దపురం, ముప్పన రామారావు కమ్యూనిటీ హాల్ దగ్గర, సమీప డోర్ నెం. 12-6-127, భాస్కర కాలనీ, ఆర్.ఎస్.నెం. 167/5బి వద్ద ఎకరా 1.50 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) హద్దులు : ఉత్తరం : షేక్ రఫీ & ఇతరుల భూమి; దక్షిణం: పి. సత్యనారాయణ & ఇతరుల భూమి; తూర్పు: భాస్కర్ కాలనీలో రోడ్లు & ఇళ్ళు; పడమర : ఎ.ఎస్. సింహాచలం గారి భూమి, ప్రస్తుత యర్రాస్ భూమి. తనఖాదారులు : 1. శ్రీ రుద్రరపు భాస్కర వీర వెంకట సుబ్బారావు, తండ్రి : రుద్రరపు సత్యనారాయణ, 2.శ్రీమతి రుద్రారపు నాగ లక్ష్మి, భర్త : రుద్రారపు భాస్కర వీర వెంకట సుబ్బారావు. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 3,25,00,000/- ధరావత్తు : రూ. 32,50,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 30,000/-

9 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ యెండ్రు పల్లయ్య, (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) తండ్రి : జోగారావు, డి.నెం. 2-11, కుమ్మర వీధి, వేట్లపాలెం, సామర్లకోట - 533434. **ఖాతా నెం. 06070500010883**
మొత్తం బకాయి : రూ. **1,36,19,473.23** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీ గున్నాబత్తుల స్వామి (ఋణగ్రహీత) తండ్రి : యేసుబాబు, 1-230, మెయిన్ రోడ్డు, చంద్రం పాలెం, పవర, సామర్లకోట మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533450. **ఖాతా నెం. 06070500010884**
మొత్తం బకాయి : రూ. **1,36,13,332.02** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం, గుడివాడ గ్రామం సమీపంలోని పెద్దాపురం గ్రామంలో, ఆర్.ఎస్.నెం. 433/2-ఎ వద్ద ఎకరా 1.29 సెంట్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది); సరిహద్దులు: ఉత్తరం : వి. బసవన్న గారి భూమి; దక్షిణం : కె. సాయిబాబు గారి భూమి; తూర్పు : ప్రభుత్వ కాలువ రోడ్డు; పడమర : కె. సాయిబాబు గారి భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 37,80,000/- ధరావత్తు : రూ. 3,78,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

10 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ ఉప్పలపాటి బసవన్న (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) తండ్రి : లక్ష్మణరావు, డి.నెం. 5-147/1, సొసైటి వీధి, వడిశలేరు, రంగంపేట, తూర్పు గోదావరి జిల్లా - 533294.
ఖాతా నెం. 20340500008433
మొత్తం బకాయి : రూ. **2,35,52,336.12** పై (**దీ. 26.02.2024** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీ పోలిశెట్టి శ్రీనివాస్ (ఋణగ్రహీత) తండ్రి : కళావతి, డి.నెం. 14-44-19/2, ఉంగరాలవారి వీధి, రామారావు పేట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా - 534101. **ఖాతా నెం. 20340500009103**
మొత్తం బకాయి : రూ. **3,00,56,724.13** పై (**దీ. 07.05.2024** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : పెద్దాపురం మున్సిపాలిటీ, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్‌డివిజన్, పెద్దాపురం మున్సిపాలిటీ వద్ద ఆర్.ఎస్.నెం. 1/2ఎ1 వద్ద ఎకరా 1.945 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం (వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) సరిహద్దులు : ఉత్తరం : జగన్న తిమ్మాపురం పొలిమేర; దక్షిణం: ఉమ్మడి మార్గం; తూర్పు: జి. పాపారావు గారి భూమి; పడమర : జి. చిట్టిబ్బాయి & నూకరాజు గార్ల భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 56,70,000/- ధరావత్తు : రూ. 5,67,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

11 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ యర్రా కృష్ణ, (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) 9-57, సాయి బాబా గుడి దగ్గర, వడిశలేరు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533294.
ఖాతా నెం. 06070500006354
మొత్తం బకాయి : రూ. **1,19,34,041.33** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీ పోటాబత్తుల దుర్గాప్రసాద్, (ఋణగ్రహీత) తండ్రి : భీమేశ్వరరావు, డి.నెం. 1-323, మహిళా నగర్, నరేదుబాక, తూర్పు గోదావరి జిల్లా, ఏపి - 533308.
మొత్తం బకాయి : రూ. **70,90,968.26** పై (**దీ. 24.07.2023** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురంలోని 'భీమేశ్వర అవెన్యూస్' సమీపంలో ఆర్.ఎస్.నెం. 3/3సి3బి వద్ద ఎకరా 0.08 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం. 3/4సి5బి వద్ద ఎకరా 0.43 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : సి. హెచ్. వీరబాబు గారి భూమి; దక్షిణం : వి. దుర్గా ప్రసాద్ గారి భూమి; తూర్పు : ఐ. శ్రీనివాస్ గారి భూమి; పడమర : బండిదారి. మొత్తం విస్తీర్ణం ఎకరా 0.51 సెంట్లు. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 39,60,000/- ధరావత్తు : రూ. 3,96,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

12 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ గట్టి చంద్రశేఖర్ (ఋణగ్రహీత) తండ్రి : పుల్లయ్య, డి.నెం. 3-35, పంచాయితీ వీధి, పొట్టిలంక, కడియం, తూర్పు గోదావరి జిల్లా - 533126. **ఖాతా నెం. 20340500014791**
మొత్తం బకాయి : రూ. **1,11,05,763.27** పై (**దీ. 12.02.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీ పెంట గంటి దుర్గాప్రసాద్ (ఋణగ్రహీత) తండ్రి : వీరన్న, డి.నెం. 4-81, రామాలయం వీధి, పొట్టిలంక గ్రామము, కడియం, తూర్పు గోదావరి జిల్లా - 533126. **ఖాతా నెం. 20340500014792**
మొత్తం బకాయి : రూ. **1,15,19,693.33** పై (**దీ. 12.02.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
3) శ్రీ ఈలి శ్రీనివాస్ (ఋణగ్రహీత) తండ్రి : వెంకటరావు, డి.నెం. 4-92, పంచాయితీ వీధి, పొట్టిలంక, కడియం, తూర్పు గోదావరి జిల్లా - 533126. **ఖాతా నెం. 20340500014793**
మొత్తం బకాయి : రూ. **1,13,26,411.02** పై (**దీ. 22.01.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
4) శ్రీ కోట సత్య ప్రియ, (తనఖాదారు మరియు ఆస్తికి యజమాని) భర్త : సాయిబాబు, డి.నెం. 3-1124, ఆశ్రమం ప్రక్కన, మద్రిపాడు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533437.
స్థిరాస్తి వివరములు : పెద్దాపురం మున్సిపాలిటీ, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్-డివిజన్ పరిధిలోని ఆర్.ఎస్.నెం. 436 నందు ఎకరా 2.46 సెంట్లు విస్తీర్ణం కలిగిన (వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడిన) ఖాళీ స్థలం. సరిహద్దులు : తూర్పు : శ్రీ కోట సాయిబాబు గారి భూమి మీదుగా వెళ్లే అప్రోచ్ రోడ్డు (పెద్దాపురం మండల తహసీల్దార్ జారీ చేసిన ధృవీకరణ పత్రం ప్రకారం); దక్షిణం : తులికి జానికమ్మ గారి భూమి; పడమర : కొంత భాగం తులికి దొర గారి భూమి, కొంత భాగం కేసనపల్లి అనంత లక్ష్మి గారి భూమి మరియు కొంత భాగం కోట సాయిబాబు గారి భూమి; ఉత్తరం : సరాలశెట్టి చంద్రరావు గారి భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 76,00,000/- ధరావత్తు : రూ. 7,60,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 20,000/-

13 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ కోట సాయిబాబు (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) తండ్రి : కృష్ణమూర్తి, డి.నెం. 3-1124, ఆశ్రమం ప్రక్కన, మద్రిపూడి, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533437. **ఖాతా నెం. 20340500014109**
మొత్తం బకాయి : రూ. **1,95,78,175/-** (**దీ. 10.12.2024** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీ లేగ అయ్యప్పస్వామి, (ఋణగ్రహీత) తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 2-13-61, న్యూ కాలనీ, మండపేట, తూర్పు గోదావరి జిల్లా - 533308. **ఖాతా నెం. 20340500014099**
మొత్తం బకాయి : రూ. **1,03,86,634.46** పై (**దీ. 30.04.2024** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : ఐటమ్ 1 : పెద్దాపురం మున్సిపాలిటీ, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్‌డివిజన్, పెద్దాపురం మున్సిపాలిటీ వద్ద ఆర్.ఎస్.నెం. 435/1ఎ & 1బి1 వద్ద ఎకరా 0.88 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీగా ఉన్న స్థలము (ఇది వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) హద్దులు : ఉత్తరం : వై. పుల్లయ్య & ప్రతి నెం. 3కి చెందిన భూమి, దక్షిణం: కె. తమ్మయ్య గారి భూమి; తూర్పు: ఎస్ సత్తిబాబు గారి భూమి; పడమర : వీరబ్బాయి & బుల్లిరాజుల భూమి.
ఐటమ్ 2 : పెద్దాపురం మున్సిపాలిటీ, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్‌డివిజన్, పెద్దాపురం మున్సిపాలిటీ వద్ద ఆర్.ఎస్.నెం. 487/1ఇ వద్ద ఎకరా 0.50 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) హద్దులు : ఉత్తరం : ఎస్ భాస్కరరావు గారి భూమి, దక్షిణం: ఎస్. వెంకయ్య గారి భూమి; తూర్పు: కె. సత్య ప్రియ గారి భూమి; పడమర : ఎస్. భాస్కరరావు గారి భూమి.
ఐటమ్ 3 : పెద్దాపురం మున్సిపాలిటీ, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్‌డివిజన్, పెద్దాపురం మున్సిపాలిటీలో ఆర్.ఎస్.నెం. 433/1,504/1ఏ వద్ద ఎకరా 1.44 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం (వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది), హద్దులు : ఉత్తరం : ఇతరులకు చెందిన ఆర్.ఎస్.నెం. 504/1 కి చెందిన భూమి, దక్షిణం: పి. లక్ష్మి గారి భూమి; తూర్పు: పి. గోవిందమ్మ ఇతరులు & వై పుల్లయ్య గార్ల భూమి; పడమర : బోనిగంపల్లి వారు & కె. సత్య ప్రియ గారి భూమి. సైట్ యొక్క మొత్తం విస్తీర్ణం ఎకరా 2.82 సెంట్లు. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 85,50,000/- ధరావత్తు : రూ. 8,55,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 20,000/-

14 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ అడపా సురేష్, (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) తండ్రి : అడపా త్రిమూర్తులు, డి.నెం. 5-104, కొత్తపేట, గొల్లప్రోలు మండలం, గొల్లప్రోలు, తూర్పు గోదావరి జిల్లా - 533445. **ఖాతా నెం. 20340500009685**
మొత్తం బకాయి : రూ. **1,32,21,745/-** (**దీ. 21.11.2024** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీ యక్కల పోతురాజు, (ఋణగ్రహీత) తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 20-26-24, భావాజీ మఠం, రాజమండ్రి అర్బన్, రాజమండ్రి - 533101. **ఖాతా నెం. 20340500009686**
మొత్తం బకాయి : రూ. **91,60,333.34** పై (**దీ. 07.05.2024** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : పెద్దాపురం మున్సిపాలిటీ, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్ డివిజన్, పెద్దాపురం మున్సిపాలిటీ వద్ద ఆర్.ఎస్.నెం. 267/1ఎ1ఎ2 వద్ద ఎకరా 1.08 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం (వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) హద్దులు : ఉత్తరం : ఎన్.వి. సుబ్రహ్మణ్య శాస్త్రి గారి భూమి; దక్షిణం: కె. సర్వేశ్వరరావు గారి భూమి; తూర్పు: వెధుల్లా వరు మరియు ఇతరుల భూమి; పడమర : పుంత. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 42,30,000/- ధరావత్తు : రూ. 4,23,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

15 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ బొండాద శ్రీను (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) తండ్రి : అప్పారావు, 7-41/ఎ, మార్కెట్ దగ్గర, వడిశలేరు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533294.
ఖాతా నెం. 06070500006368
మొత్తం బకాయి : రూ. **49,91,834.71** పై (**దీ. 21.04.2025** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీ గుడిమెట్ల శ్రీనివాస్ (ఋణగ్రహీత) తండ్రి : సూర్యనారాయణ, డి.నెం. 2-34, రావిచెట్టు వీధి, మారేడుబాక, తూర్పు గోదావరి జిల్లా - 533308.
మొత్తం బకాయి : రూ. **34,95,986.63** పై (**దీ. 27.07.2023** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురంలోని 'భీమేశ్వర అవెన్యూస్' సమీపంలో ఆర్.ఎస్.నెం. 3/3సి32ఎ వద్ద ఎకరా 0.08 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం. 3/4సి4ఎ వద్ద ఎకరా 0.43 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). దీని సరిహద్దులు: ఉత్తరం : ఎం. దుర్గా ప్రసాద్ గారి భూమి; దక్షిణం : రోడ్డు; తూర్పు : ఇతరుల భూమి; పడమర : బండి దారి. ఈ స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం ఎకరా 0.51 సెంట్లు. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 45,90,000/- ధరావత్తు : రూ. 4,59,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

16 ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ కర్రి సర్వేశ్వరరావు (ఋణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) తండ్రి : వీరబాబు, డి.నెం. 1-57, సామర్లకోట, పి. వేమవరం, తూర్పు గోదావరి జిల్లా - 533434.
ఖాతా నెం. 20340500009564
మొత్తం బకాయి : రూ. **1,31,69,524/-** (**దీ. 21.11.2024** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
2) శ్రీ పసుమర్తి సురేష్ కుమార్ (ఋణగ్రహీత) తండ్రి : రాంబాబు, డి.నెం. 3-141, మెయిన్ రోడ్డు, మారేడుబాక, తూర్పు గోదావరి జిల్లా - 533308. **ఖాతా నెం. 20340500009565**
మొత్తం బకాయి : రూ. **1,31,74,414/-** (**దీ. 26.11.2024** నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లుయితే)
స్థిరాస్తి వివరములు : పెద్దాపురం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్ డివిజన్, పెద్దాపురం మున్సిపాలిటీ వద్ద ఆర్.ఎస్.నెం. 267/1ఎ1ఎ1ఎ2 వద్ద ఎకరా 1.08 సెంట్ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) హద్దులు : తూర్పు : పుట్టా పాపారావు మరియు ఇతరుల భూమి; దక్షిణం : మాసిన వెంకట్రావు గారి భూమి; పడమర : పుంత; ఉత్తరం : గున్నం మోహన్ జ్యోతిలక్ష్మి నుండి అడపా సురేష్ కొనుగోలు చేసిన భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 42,30,000/- ధరావత్తు : రూ. 4,23,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

వేలం తేది & సమయం : 23-09-2026, సమయం: మధ్యాహ్నం గం. 14.00 ల నుండి సాయంత్రం గం. 18.00 ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతీ 10 నిముషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 08-09-2026, ఉదయం గం. 11.00ల నుండి మధ్యాహ్నం గం. 15.00 ల వరకు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ : **https://bankofbaroda.bank.in/e-auction** మరియు **https://baanknet.com** లింక్‌ను చూడగలరు.
ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 75699 61199 నందు సంప్రదించగలరు.

తేది : 31-08-2026, ప్రదేశం : రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై మార్టిగేజ్ లోన్స్, Govt. ఎంప్లాయీస్, రిటైర్డ్ పెన్షనర్సుకు పర్సనల్ లోన్స్, స్థిరాస్తి ఏ బ్యాంక్‌లో ఉన్నా జిరాక్స్ పేపర్సుపై 2nd మార్టిగేజ్ లోన్. నోసిబిల్, అయోధ్య సొసైటి, Cell: 9666547338.

HEALTH & CARE

మద్యపానం మానేయడంఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు రాజమండ్రి శ్రీ సాయిలక్ష్మి లాడ్జి, SVG మార్కెట్ రోడ్, ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3,17 తేదీల్లో మందులు.

REAL ESTATE

GENERAL

విశాఖపట్నం, మధురవాడ, సింహాచలం, ఆనందపురం, భోగాపురం ఏరియాల్లో ప్లాట్స్ కొనాలన్నా అమ్మాలన్నా సంప్రదించండి Cont: ✆ 8790921259.

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి సిటీ 10వ వార్డులో తక్షణమే ఇంటి నిర్మాణానికి రుడా(RUDA) అప్రూవ్డ్ స్థలాలు అమ్మకమునకు కలవు. Contact Cell: 99122 15786.

TO LET

రాజమండ్రి-జాంపేట: ఎలక్ట్రికల్ ఆఫీసు వెనుక వీధిలో సుమారు 11'6"x11'2" గల రెండుషాపులు కలిపిగాని, విడిగా గాని అద్దెకు. సంప్ర. ✆ 63011 36401.

JOBS

Managers/Asst. Managers in Insurance Company is Above 40 yrs Salary 30K+ Others Contact Cell: 90108 09384.

Wanted Female HR Person for Hospital at Rajahmundry. Immediately Contact Cell: 76749 99909.

EENADU for Advertisement Contact: 8008597607

DEW FOAMS PRIVATE LIMITEDలో చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: MBA 1-2 సం||లు అనుభవం గల వారికి ప్రాధాన్యత. రెజ్యూమ్ పంపవలసిన ఈ-మెయిల్: hodewfoamsegmail.com. Cont: ✆ 81795 19955.

శ్రీలక్ష్మి వెంకటేశ్వరా వెహికల్ ఫైనాన్షియర్స్, తాడితోట నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ (35 సం||), కలెక్షన్ బాయ్స్ (25 సం||) కావలెను. సం: 96662 19999.

కాకినాడ LVM రెడ్ క్రాస్ ఐ బ్యాంకు నందు టెక్నీషియన్‌గా పనిచేయుటకు అనుభవం గల ఇంటర్ సైన్స్ పాసైన వారు కావలెను. Contact: 91826 60025, 0884-2371409.

RJY, KKD, అన్నవరంలో సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ|| 12 to 15 వేలు. రూం+భో||. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, రాజమండ్రి 9392269369, 9492144369.

నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ టెక్నికల్ ఆపరేషన్స్‌లో అనుభవంగల M/F 8 మంది కావలెను. 2 సం|| అనుభవం ఉండాలి. రాజమండ్రిలో నూతనంగా ప్రారంభించిన NBFC నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ హెడ్ ఆఫీస్ రాజమండ్రి నందు మాత్రమే పనిచేయుటకు కావలెను. అయోధ్య బిజినెస్ ఫైనాన్స్ Pvt. Ltd., ✆ 9100233999, 9866248160.

రాజమండ్రిలో హాస్పిటల్ నందు పనిచేయుటకు GNM/ B.Sc. నర్సులు అర్జెంటుగా కావలెను. Contact Cell: 76749 99909/06.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు అకౌంటెంట్, సివిల్ ఇంజినీర్, సైట్ సూపర్‌వైజర్, రిసెప్షనిస్ట్ and PRO కావలెను. Contact Cell: 80991 91919.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-55** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 18, 20, వంకాయలు- 30, 36, 44, బెండకాయలు- 14, పచ్చి మిర్చి- 40, 60, కాకరకాయ- 40, బీర- 30, 36, క్యాబేజీ- 30, క్యారెట్- 32, దొండకాయలు- 30, బంగాళాదుంపలు- 18, 20, ఉల్లి- 46, 52, దోసకాయలు- 16, చిక్కుళ్లు- 66, చేమదుంపలు- 44, బీట్‌రూట్- 34, కీరదోస- 32, బీన్సికాయలు- 80, అల్లం- 80, 160, క్యాప్సికం- 50, బొబ్బర్లు- 26, చిలకడదుంపలు- 60, ఒకటి చొప్పున ఆనపకాయ- 15, 18, పొట్లకాయ- 20, 25, అరటికాయ- 6, 8, మునగకాడ- 5, 7, మామిడికాయ- 6, 8, నిమ్మకాయలు(డజన్) - 30, 48, 60.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4(స్క్రీన్- టాక్సిక్, ఇరుముడి, డీసీ, దేవీ మల్టీప్లెక్స్ 4(స్క్రీన్- టాక్సిక్, ఇరుముడి, విశ్వనాథ్ అండ్ సన్స్, లక్ష్మి- టాక్సిక్, సత్యగౌరి - ఇరుముడి, సీఆండ్‌సీ 1- ఇరుముడి, సీఆండ్‌సీ 2- చిరంజీవి, తిరుమల- టాక్సిక్, శ్రీప్రియ - డీసీ, పద్మప్రియ- విశ్వనాథ్ అండ్ సన్స్, సూర్య 1(వాకలపూడి)- టాక్సిక్, సూర్య 2- ఇరుముడి.

ఇద్దరు విద్యుత్తు లైన్‌ఇన్‌స్పెక్టర్ల సస్పెన్షన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీఈపీడీసీఎల్ కాకినాడ డివిజన్, తాళ్లరేవు సెక్షన్ పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు లైన్‌ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేశారు. విధులు నిర్వహించే చోట నివాసం ఉండకపోవడం, వినియోగదారుల నుంచి విద్యుత్తు సేవలపై ప్రజాఫిర్యాదుల వేదికలో ఫిర్యాదులు రావడంతో తాళ్లరేవు సెక్షన్ లైన్ ఇన్‌స్పెక్టర్ జి.దయానందం, ఇంజరం లైన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసశేఖర్‌లను సస్పెండ్ చేస్తూ కాకినాడ డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీరు ఎన్.ఉదయభాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.

శునకాలతో ఇక్కట్లు

కాకినాడ కలెక్టరేట్: నగరంలో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కాకినాడలో 18వేల వరకు వీధి కుక్కలు ఉన్నట్లు అధికారులు గుర్తించారని, వీటికి ప్రత్యేక ఆవాసాలు ఏర్పాటు చేసి తరలించాలని కోరారు.

భూములను కాపాడండి.. ఆక్రమణలు అరికట్టండి

పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లో ఫిర్యాదులు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ప్రభుత్వ భూముల కబ్జా, అక్రమ నిర్మాణాలు, రీసర్వేలో తప్పుడు, సర్వే చేయమంటే సిబ్బంది కాలయాపన తదితర సమస్యలపై అర్జీదారులు ఫిర్యాదులు దాఖలు చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లలో కలెక్టర్ హరేంధిరప్రసాద్, డీఆర్వో డీటీ నాయక్, ఆర్డీవోలు మల్లిబాబు, కృష్ణమూర్తికి పలువురు వినతులు అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని కాళ్లు అరిగేలా తిరుగుతున్నా.. కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని, పీజీఆర్ఎస్‌కు అనేకసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతోందని, పరిష్కారం చూపాలని వేడుకున్నారు.

స్థలాన్ని అక్రమంగా రాయించుకున్నారు

కాజులూరు మండలం తణుకువాడలో సర్వే నంబరు 334/8లో 13 సెంట్ల బహిరంగ మరుగుదొడ్డి స్థలాన్ని కొందరు అక్రమంగా ఆక్రమించి, దస్త్రాలు పుట్టించారు. 1983-84లో మా పూర్వీకులు ఈ స్థలాన్ని కొని మరుగుదొడ్డి కింద ఏర్పాటు చేశారు. 2014లో బహిరంగ మరుగుదొడ్లను ప్రభుత్వం తొలగించింది. ఈ స్థలానికి ప్రహరీ ఉండటంతో దీన్ని కాపాడుకుంటూ వస్తున్నాం. కొంత కాలం కిందట ఈ స్థలంపై కన్నేసి ఒకరు దస్త్రాలు తయారు చేయించుకున్నారు. వీటిని రద్దు చేసి, మరుగుదొడ్డి స్థలాన్ని ఇక్కడి ప్రజల సామాజిక అవసరాలకు కేటాయించాలి. అనేకసార్లు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదు.

- కొప్పిశెట్టి అప్పారావు, పంపన రాజు, కొప్పిశెట్టి గణేశ్వరరావు, తణుకు వాడ, కాజులూరు మండలం

ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

రౌతులపూడి మండలం, పారుపాక గ్రామంలోని ఆర్ఎస్‌కే, పశువుల ఆసుపత్రి, ఉద్యాన శాఖ కార్యాలయం ఉన్న ప్రాంగణంలో ఖాళీగా ఉన్న సర్వే నంబరు 233/1ఏ లోని కొంత భూమిని కబ్జా చేయడానికి అక్రమార్కులు యత్నిస్తున్నారు. గతంలో ఈ స్థలాన్ని పశువుల వైద్యానికి అవసరమైన పరికరాలు ఏర్పాటుకు వినియోగించేవారు. ప్రస్తుతం ఖాళీగా ఉండడంతో ఆక్రమించుకోవాలని చూస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు.

- పి.జీవజయబాబు, జి.చిట్టిబాబు, వి.నూకరాజు, కె.వరహాలబాబు, పారుపాక, రౌతులపూడి మండలం

కాలువలపై అక్రమ నిర్మాణాలు

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని 48వ డివిజన్, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్ ప్రాంతాల్లో ఇరిగేషన్ కాలువలను ఆక్రమించి అనధికార నిర్మాణాలు చేస్తున్నారు. ఇప్పటికే కాలువను మూసేసి అనేక నిర్మాణాలు చేశారు. రోడ్లు, డ్రెయిన్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. తక్కువ విస్తీర్ణంలో బహుళ అంతస్తులను నిర్మిస్తున్నారు. ప్లాను లేకుండా అనధికారంగా నిర్మాణాలు చేసినా, అధికారులు పట్టించుకోవడంలేదు. వార్డు సచివాలయ కార్యదర్శులు అడ్డుకోవాలని ప్రయత్నిస్తే వారిపై తిరుగుబాటు చేస్తున్నారు. తక్షణ చర్యలు చేపట్టాలి.

- ఎం.ఆనంద్‌పాల్, మధురానగర్, కాకినాడ

సముద్ర నాచుపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐఎఫ్‌టీ ప్రిన్సిపల్ డా.అంజలి

సముద్ర నాచుతో స్వయం ఉపాధి

కాకినాడ నగరం: సముద్ర నాచు ద్వారా స్వయం ఉపాధి మెరుగైన అవకాశాలున్నాయని రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిశాసన సంస్థ (ఎస్ఐఎఫ్‌టీ) ప్రిన్సిపల్ డా.ఎస్.అంజలి అన్నారు. స్థానిక ఎస్ఐఎఫ్‌టీ కార్యాలయంలో జిల్లాకు చెందిన మత్స్యకార మహిళలకు సముద్ర నాచుతో సబ్బులు, పచ్చళ్ల తయారీపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా అంజలి పాల్గొని సముద్ర నాచు ద్వారా మత్స్యకార కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి వివరించారు. సీఎంఎఫ్ఆర్ఐ శాస్త్రవేత్త డా.ఎల్.సతీష్, డీపీఎం పి.కృష్ణ, ఏడీ జాస్మిన్, ఎఫ్‌డీవో జి.దేవానందం, కృష్ణతేజ, కుమారి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

చిట్టడవిలా ఖాళీస్థలం..

కాకినాడ ఏడో డివిజన్ పరిధిలోని పోస్టల్ కాలనీ ఒకటో వీధిలో ఓ ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు దట్టంగా పెరిగి చిట్టడవిలా మారింది. అందులో పాములు, విష కీటకాలు ఆవాసాలు ఏర్పరచుకోవడంతో పరిసర ప్రాంత ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి స్థలాన్ని శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు వేడుకుంటున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్తు బాక్సు

జిల్లా అటవీ శాఖ కార్యాలయానికి వెళ్లే రహదారిలో ఓ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న ఫ్యూజు బాక్సుకు ఓ వైపు తలుపు లేక ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఏదైనా ప్రమాదం సంభవించకముందే సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

వేతన సవరణ కమిషన్ ఏర్పాటుకు డిమాండ్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ జేఏసీ అమరావతి కాకినాడ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఏపీ జేఏసీ అమరావతి జిల్లా ఛైర్మన్ పితాని త్రినాథరావు, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కలెక్టర్ హరేంధిరప్రసాద్, డీఆర్వో డీటీ నాయక్, ఆర్డీవోలు మల్లిబాబు, కృష్ణమూర్తికి వినతి పత్రాలు అందజేశారు. త్రినాథరావు మాట్లాడుతూ వేతన సవరణ కమిషన్‌ను తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, ఆర్థిక బకాయిలను చెల్లించాలని కోరారు. దశల వారీగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం తప్పదన్నారు. సంఘాల ప్రతినిధులు సాధనాల రామ్మోహన్, కేఎస్‌వీ సుబ్బారావు, దొమ్మేటి కృష్ణ, దుర్గాప్రసాద్, కొత్తపల్లి వీరబాబు, సీహెచ్.చిన్నా, దీపక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ వేయాలని కోరుతున్న ఉద్యోగులు

'హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి'

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడలో గత నెల 27న జిమ్‌ట్రైనర్ సతీష్‌రెడ్డిని హత్య చేసిన ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని మృతుని భార్య జయశ్రీ, తల్లి, బంధువులు డిమాండ్ చేశారు. హత్య జరిగిన భానుగుడి కూడలి వద్ద సోమవారం వారు బైఠాయించి నిరసన చేపట్టారు. జయశ్రీ మాట్లాడుతూ తన భర్త హత్య వెనుక కటౌట్ శ్రీను ఉన్నాడని చెప్పినా ఇంకా అతడిని పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఎవరెవరో తనకు ఫోన్ చేసి ఎస్పీకి కాల్‌లిస్టులను ఎందుకు పంపారని బెదిరిస్తున్నారని చెప్పారు. శ్రీను వెనుక ఉండి ఈ హత్య చేయించాడని, ఇందులో పాలుపంచుకున్న అందరినీ శిక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మహిళా పోలీసులు వచ్చి ఆమెను ఎస్పీ కార్యాలయానికి రావాలని సూచించగా వెళ్లి ఫిర్యాదు చేశారు.

భానుగుడి కూడలి వద్ద మృతుని భార్య, తల్లి, బంధువుల నిరసన

పారిశ్రామికాభివృద్ధితో యువతకు ఉపాధి

5న ఎంఎస్ఎంఈల ప్రోత్సాహానికి కార్యశాల

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువత ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హరేంధిరప్రసాద్ వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన జిల్లాస్థాయి ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థాపిస్తున్న పరిశ్రమల్లో పనిచేయడానికి అవసరమైన నైపుణ్యం ఉన్న స్థానిక యువతను గుర్తించి, శిక్షణ ఇస్తామని తెలిపారు. దీనికి జిల్లా పరిశ్రమల కేంద్రం, నైపుణాభివృద్ధి సంస్థ కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రాతిపదికన కాకినాడలో కార్యశాల నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులు, అనుమతులపై చర్చించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం గణపతి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జీవీవీ నారాయణ, జిల్లా ఉపాధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోపీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూశాఖపై సమీక్ష: జిల్లాలో రెవెన్యూశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. భూముల రీసర్వే, సర్, పీజీఆర్ఎస్, రెవెన్యూక్లినిక్ ఫిర్యాదులు, భూరికార్డుల స్వచ్ఛీకరణ, పట్టాదారు పాసుపుస్తకాల జారీపై ఆదేశాలు జారీ చేశారు అసిస్టెంట్ కలెక్టర్ ప్రియా, డీఆర్వో డీటీ నాయక్, సర్వేశాఖ డీడీ కట్టా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీసీఆర్ కార్డుల జారీపై కలెక్టర్ ఆరా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని కౌలురైతులకు సాగుహక్కు పత్రాలు(సీసీఆర్ కార్డులు) జారీలో జాప్యంపై కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆరా తీశారు. సోమవారం 'ఈనాడు'లో 'పేరుకే సాగుపై హక్కు.. రుణాలు ఎన్నటి దక్కు' శీర్షికతో ప్రచురితమైన కథనంపై కలెక్టర్ స్పందించారు. సోమవారం తహసీల్దార్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన సీసీఆర్ కార్డుల జారీపై సమీక్షించారు. మండలాల వారీగా లక్ష్యాలు, ప్రగతిపై గణాంకాలను అడిగి తెలుసుకున్నారు. తక్కువ ప్రగతి ఉన్న మండలాల తహసీల్దార్లపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. రెండు రోజుల్లో లక్ష్యాలను పూర్తి చేస్తామని వారు పేర్కొన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

వ్యర్థాలకు నిప్పు.. పొగతో ముప్పు

కాకినాడ పళ్లంరాజునగర్ ప్రధాన రహదారిలో లక్ష్మీనగర్ వద్ద భారీగా వ్యర్థాలు పేరుకుపోయాయి. వాటికి కొందరు నిప్పు పెట్టడంతో ఆ ప్రాంతమంతా పెద్దఎత్తున పొగ అలముకుంది. దీంతో అటుగా రాకపోకలు సాగించేవారు, స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

స్తంభం ఇలా.. రాకపోకలెలా?

కాకినాడ లచ్చిరాజువారివీధిలోని రాఘవేంద్రస్వామి గుడి కూడలి వద్ద రహదారికి అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం బారిన పడతామోనని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మసీదుసెంటర్

కాలేస్తే.. కాలువలోకే..



కాకినాడ వార్ఫురోడ్డులోని టీబీ వార్డు ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్‌పై కాలువపై స్లాబురాయి లేక ప్రమాదకరంగా ఉంది. ఇటువైపు వచ్చేవారు ఆదమరిచి అడుగేస్తే కాలువలోకి పడిపోవాల్సిందే. కొంత కాలంగా ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

- న్యూస్‌టుడే, మసీదుసెంటర్

పిచ్చిమొక్కలతో సరి.. పచ్చదనమేది మరి?

కాకినాడ సురేష్‌నగర్, శశికాంత్‌నగర్ ప్రాంతాల్లోని బైపాస్ రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్లు పచ్చదనం లేక కళావిహీనంగా ఉంది. ఎప్పుడో మూడేళ్ల కిందట నాటిన మొక్కలు నిర్వహణ లేక కొద్ది కాలానికే పాడైపోయాయి. కొన్ని పశువులకు ఆహారంగా మారాయి. ప్రస్తుతం అందులో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు పెరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ధర్నా

నిరసన తెలుపుతున్న రజకులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని రజకులను షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ) జాబితాలో చేర్చాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద ఏపీ రజక ఎస్సీ హోదా సాధన కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు కాకినాడ రామారావు మాట్లాడుతూ దేశంలో ఒకే వృత్తి చేసే రజకులు 13 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్సీ జాబితాలో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా ఎస్సీ హోదా కల్పించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. రజక సంఘాల ప్రతినిధులు గొల్తి సత్యనారాయణ, ముగ్గుళ్ల బాబూరావు, ఎ.గణపతిరావు, తాతపూడి రామకృష్ణ, చిందాన సూరిబాబు, శీల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారా మెడికల్ సిబ్బంది నిరసన

నినాదాలు చేస్తున్న సిబ్బంది

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ గత ఐదు రోజులుగా కాకినాడ జీజీహెచ్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు పారా మెడికల్ సిబ్బంది చేపట్టిన నిరసన కొనసాగుతుంది. వారు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి ఆసుపత్రి వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. జేఏసీ జిల్లా నాయకుడు అజయ్, కమిటీ మెంబర్లు మాట్లాడుతూ తమని రెగ్యులర్ చేయాలని, నూరు శాతం గ్రాస్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగి మరణిస్తే రూ.50 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ ఉద్యోగం ఇవ్వాలని, ఈపీఎస్ సదుపాయం కల్పించి, కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.

దళితుల సాగులో ఉన్న భూములను లాక్కోవొద్దు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో సర్వే నంబరు 4-3లోని 18.17 ఎకరాల ల్యాండ్‌సీలింగ్ భూమిని ఎన్నో ఏళ్లుగా దళిత కుటుంబాలు సాగుచేసుకుంటున్నాయని, ఈ స్థలంలో సోలారు ప్లాంటు ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం తగదని సోమవారం కలెక్టరేట్ వద్ద సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పేదలు జీవనోపాధి పొందుతున్న భూములు ఖాళీగా ఉందని ప్రత్తిపాడు రెవెన్యూ అధికారులు తప్పుడు నివేదికలిచ్చి మోసం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఏగుపాటి అర్జునరావు, మానుకొండ లచ్చబాబు, గొడుగు సత్యనారాయణ, బోడపాటి ఏసుబాబు, రాజామణి, అమ్ములు, రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పీజీఆర్ఎస్‌కు 46 ఫిర్యాదులు

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 46 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను విన్నవించారు. వాటిలో భూ తగాదాలు 19, కుటుంబకలహాలు 13, ఇతర విభాగాలకు చెందినవి 14 ఉన్నాయి. సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సమస్యలపై ప్రజల నుంచి వచ్చే అర్జీలను పరిష్కరించడంలో జాప్యం వద్దని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ అన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్‌ను నిర్వహించారు. నగర పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి అదనపు కమిషనర్‌కు అర్జీలు అందించారు. ఎస్ఈ వెంకట్రావు, డీసీపీ కృష్ణారావు, ఎంహెచ్‌వో డా.పృథ్వీచరణ్, ఉద్యాన శాఖ ఏడీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

జగన్నాథపురం బ్రిడ్జి వద్ద పరిశీలించి సూచనలు చేస్తున్న ఎస్పీ జి.బిందుమాధవ్

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: వినాయక చవితి పురస్కరించుకుని నిర్వహించే గణేష్ నిమజ్జనానికి పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎస్పీ జి.బిందుమాధవ్ తెలిపారు. నగరంలోని జగన్నాథపురం బ్రిడ్జి, సూర్యారావుపేటలోని ఎన్టీఆర్ బీచ్‌లో ప్రాంతాలను సోమవారం ఆయన పరిశీలించి భద్రతా చర్యలపై సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ డీఎస్పీ కెవివి సత్యనారాయణ, సీఐలు సునీల్‌కుమార్, నాగదుర్గారావు, కెవి సత్యనారాయణ, చైతన్యకృష్ణ, ట్రాఫిక్ సీఐ ఎన్.రమేష్, ఎస్సైలు సన్యాసినాయుడు, గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

మసీదుసెంటర్(కాకినాడ): పోలీసుశాఖలో సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగవిరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ బిందుమాధవ్ సోమవారం ఘనంగా సత్కరించారు. అసిస్టెంట్ ఆర్మ్‌డ్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రాంబాబు, ఇంద్రపాలెం పీఎస్ ఏఎస్సై ఎం.వాడపల్లి, ట్రాఫిక్-1 హెచ్‌సీ కె.నాగేశ్వరరావు, త్రీటౌన్ హెచ్‌సీ వీరయ్య వారిలో ఉన్నారు. ఎస్పీ మాట్లాడుతూ వారు అందించిన సేవలు అభినందనీయమన్నారు. ఎస్పీ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, రిజర్వ్ సీఐ కె.వెంకటరావు, ఏవో మూర్తి, సీసీ రాంబాబు, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం జీఎన్ఎం ప్రవేశాలకు కన్వీనర్, మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీకి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కె.అనిత కోరారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన మహిళ, పురుష అభ్యర్థులు డీఎంఈ అధికారిక వెబ్‌సైట్‌లో ఫీజు చెల్లించి సెప్టెంబరు 15లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు.

ఉచిత వైద్యశిబిరం

మసీదుసెంటర్(కాకినాడ): సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా కాకినాడ పోలీసు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ సోమవారం ప్రారంభించారు. ఇనోదయ ఆసుపత్రి, త్రివేణి డెంటల్ కేర్, శ్రీ సూర్య ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేశారు. ఎస్పీ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, వైద్యులు, సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుద్ర సాహిత్య సేవలు స్మరణీయం

సభలో మాట్లాడుతున్న పూర్వ ప్రిన్సిపల్ డా.వరలక్ష్మి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: గేయ రచయితగా, సాహితీ వేత్తగా, అభ్యుదయ కవిగా సాహిత్య రంగానికి ఆరుద్ర అందించిన సేవలు చిరస్మరణీయమని పీఆర్ డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ డా.వరలక్ష్మి అన్నారు. పీఆర్ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఆరుద్ర జయంతిని నిర్వహించారు. వరలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అనేక రుగ్మతలపై తన సాహిత్యం ద్వారా ఆరుద్ర చైతన్యం కలిగించారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డా.మెహర్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్: సినీ ప్రపంచంలో మధురమైన గీతాలను అందించి, ప్రజల మనస్సుల్లో ఆరుద్ర చిరస్థాయిగా నిలిచిపోయారని పీఆర్ కళాశాల సంస్కృత శాఖ అధ్యక్షుడు వై.బుజ్జి అన్నారు. కుళాయిచెరువు పార్కు ఆవరణలోని గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో సోమవారం రచయిత ఆరుద్ర జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉప గ్రంథ పాలకులు ఎస్ఎస్.సత్యనారాయణ, లైబ్రేరియన్ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మార్నికి జమునా రమణారావు మహానంది పురస్కారం

జానకిరామ్ చౌదరి దంపతులకు పురస్కారాన్ని అందజేస్తున్న అతిథులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: సాహితీ స్రవంతి కాకినాడ నగరాధ్యక్షుడు, సాహితీవేత్త మార్ని జానకిరామ్ చౌదరి హైదరాబాద్ వంశీ ఆర్ట్ థియేటర్స్ వారి నుంచి జమునా రమణారావు మహానంది పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో వంశీ రామరాజు, ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, జమున కుమార్తె స్రవంతి తదితరులు ఆయనను సత్కరించి పురస్కారం అందించారు. జానకిరామ్‌ను సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు జోస్యుల కృష్ణబాబు, గనారా, ఉండవిల్లి, దియంగ్మెన్స్ హ్యాపీక్లబ్ అధ్యక్షుడు దంటు భాస్కర్, కార్యదర్శి రవి ఆనంద్, రఘుబాబు తదితరులు అభినందించారు.

మాట్లాడుతున్న కీర్తి

సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: డిగ్రీ విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలని, అప్పుడే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరగలమని ఐఏఎం కన్సల్టెంట్ ఆర్ కీర్తి అన్నారు. లక్ష్మీనారాయణనగర్‌లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో రైజ్ పేరిట సోమవారం విద్యార్థులకు సాంకేతిక నైపుణాల్యపై అవగాహన కార్యక్రమం జరిగింది. కీర్తి మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు ఏఐ, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వివిఎన్ కుమార్, ప్లేస్‌మెంట్ అధికారి త్రినాథ్ కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

(c) eenadu

క్యాన్సర్ రోగుల గుర్తింపునకు ప్రత్యేక శిబిరాలు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం నియోజకవర్గంలో క్యాన్సర్ రోగులను గుర్తించేందుకు ఏడాది పాటు ప్రత్యేక శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పాడా పీడీ డా. శివరామ్ ప్రసాద్ తెలిపారు. 2న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా పవన్ ఇన్నేవేటివ్ కేర్ ఫర్ క్యాన్సర్ రీచ్ అవుట్ ప్రోగ్రామ్ (పిక్ 4 క్రాప్)లో భాగంగా పిఠాపురం మండలం కుమారపురం హోటల్ గోకుల్ గ్రాండ్ వద్ద ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇది ఒక రోజు వైద్య శిబిరం కాదని, 365 రోజుల ప్రజారోగ్య ఉద్యమమని తెలిపారు. పీ4లో భాగంగా షీ ఫౌండేషన్, ఎన్‌ఈవో, జీఎస్‌ఎల్ తదితర సంస్థలు సహకారం అందిస్తున్నాయని పీడీ చెప్పారు.

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: దుర్గాడ శివాలయంలోని గణనాథుడికి సంకటహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక అభిషేకం చేశారు. 108 రోజుల భజన కార్యక్రమం స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల్లో 9వ రోజు మాజీ ఎంపీ వంగా గీత, గొల్లప్రోలు మండల జడ్పీటీసీ సభ్యుడు ఉలవకాయల నాగలోవరాజు, ఎంపీటీసీ సభ్యులు శివాలయానికి వచ్చి పూజలు చేశారు. ఆలయ అర్చకులు వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య	పరిష్కారం
సమస్య: కరప మండలం గొర్రిపూడి ఇందిరా కాలనీలో సీసీ రోడ్డుపై నీరు నిలిచి రాకపోకలు సాగించేందుకు ఇక్కట్లు పడుతున్నాం. -వీరబాబు, స్థానికుడు	పరిష్కారం: డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ సిబ్బందిని పంపించి నీరు నిలువకుండా చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, కరప
సమస్య: గొల్లప్రోలు శివాలయ కాలనీ ఎదురుగా రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి సమీప ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. - స్థానికులు	పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందిని పంపించి చెత్తను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు
సమస్య: పిఠాపురం సౌగంధీ థియేటర్ సమీపంలో తాగునీటి పైపులైనుకు లీకేజీ ఏర్పడి నీరు వృథాగా పోతోంది. -రమణ	పరిష్కారం: తాగునీటి సరఫరా పర్యవేక్షణాధికారి జనార్దన్‌కు చెప్పగా లీకేజీ గుర్తించి, మరమ్మతులు చేయించారు. -న్యూస్‌టుడే, పిఠాపురం
సమస్య: స్థానిక సత్తిరెడ్డిపేటలో మురుగు కాలువలు పూడికతో నిండిపోయాయి. దుర్వాసన భరించలేకపోతున్నాం. - ముత్యాలు	పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలియజేయగా, కార్మికులను పంపించి పూడిక తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం
సమస్య: అమినాబాద్ శివారులో రహదారి వెంట చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - స్థానికులు	పరిష్కారం: డిప్యూటీ ఎంపీడీవో గోవిందరాజు సిబ్బందిని పంపించి చెత్త తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

భవనాలు శిథిలం.. సేవలు అంతంతమాత్రం

• భారంగా మారుతున్న పశువైద్యం
• ఇబ్బందులు పడుతున్న పాడి రైతులు

పరిశీలన

గొల్లప్రోలు, పిఠాపురం, కరప, న్యూస్‌టుడే:

పాడిరైతులకు పశు వైద్యం భారంగా మారింది. పశు వైద్యశాలలున్న భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరి ఏ క్షణమైన కూలిపోయే పరిస్థితి నెలకొంది. మరో వైపు పశువులకు అవసరమైన సేవలు అందించేందుకు సరిపడే సిబ్బంది లేరు. మందులు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయాల్సి వస్తోంది.

ప్రమాదకరంగా గొల్లప్రోలు పశువైద్యశాలలో ఔషధాల గది

మొత్తంగా..

కాకినాడ జిల్లాలో ఆసుపత్రులు 10, డిస్పెన్సరీలు 54, రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్లు 15, పోలిక్ క్లినిక్ ఒకటి మొత్తం 80 భవనాలు ఉన్నాయి. వీటిలో ఆసుపత్రి ఒకటి, డిస్పెన్సరీలు 9, రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్లు 3, పోలి క్లినిక్ ఒకటి మొత్తం 14 భవనాలు శిథిలావస్థకు చేరాయి.

చేబ్రోలులో పురాతన భవనం

ఈ ప్రాంతాల్లో..

● గొల్లప్రోలులోని పశువైద్యశాలను ఏడీ స్థాయి ఆసుపత్రిగా ఉన్నతీకరించినా భవనానికి మరమ్మతులు చేయించలేదు. స్లాబ్ నుంచి పెచ్చులూడిపడుతున్నాయి. మందులు నిల్వ చేసే గోదాం గోడలు బీటలు వారాయి. స్లాబ్ పెచ్చులూడి వర్షం నీరు లోపలికి కారుతోంది. ● గొల్లప్రోలు మండలం చేబ్రోలు, దుర్గాడలోని పశు వైద్యశాల భవనాలు శిథిలమయ్యాయి. ● యు.కొత్తపల్లి పశు వైద్యశాల భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కొమరగిరి, నాగులాపల్లిలలో ప్రహరీలు లేవు. ● కాకినాడ గ్రామీణ మండలం తిమ్మాపురంలో శిథిలమైన రేకుల షెడ్డులోనే పశువైద్యశాల నిర్వహిస్తున్నారు. ● కరప మండలం పెద్దాపురపాడు పశువైద్యశాల భవనం అధ్వానంగా మారింది.

సిబ్బంది లేక..

● చేబ్రోలు పశువైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్యుడు ఒక్కరే సేవలు అందిస్తున్నారు. ● కొత్తపల్లి మండలం కొమరగిరి, నాగులాపల్లిలో వెటర్నరీ అసిస్టెంట్లు పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. ● పెద్దాపురపాడులో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పోస్టు ఖాళీగా ఉంది. వేళంగి, అరట్లకట్టలో ఆఫీస్ సబార్డినేట్లు లేరు. ● పలు రైతు సేవ కేంద్రాల్లో వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఔషధాలకు అగచాట్లు

ఏడీ స్థాయి పశువుల ఆసుపత్రులకు రూ.1.25 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లోని పశువైద్యశాలకు రూ.లక్ష విలువైన మందులను సరఫరా చేస్తున్నారు. ఇవి ఏడాదంతా వైద్యం అందించేందుకు సరిపోవడంలేదు. దీంతో బహిరంగ విపణిలో కొనుగోలు చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం

పశువైద్యశాల భవనాలు శిథిలస్థితికి చేరిన విషయం ఉన్నతాధికారులకు నివేదించాం. కొత్తవి నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరుకాగానే పనులు చేపడతాం. అవసరమైన మేర ఔషధాల సరఫరా జరుగుతోంది. కొరత లేకుండా చూస్తున్నాం.
- డాక్టర్ అంబేడ్కర్, డీడీ, పశు సంవర్ధకశాఖ

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఈగల్ సీఐ జి. వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాల వల్ల భవిత అంధకారం అవుతుందన్నారు. ఆరోగ్యం, కుటుంబం, జీవితంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్‌కు సంబంధించి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ లీలాశ్రీదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో విద్యార్థులు, సీఐ వెంకటేశ్వరరావు

సంక్షేమం, అభివృద్ధే కూటమి ధ్యేయం

కరప, న్యూస్‌టుడే: అర్హులందరికీ పథకాలు అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పిల్లి అనంతలక్ష్మి అన్నారు. కరపమండలం అరట్లకట్టలో ఆమె 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు.

గొల్లప్రోలు: రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ తెదేపా నాయకులు ప్రచారం నిర్వహించారు. గొల్లప్రోలులో సోమవారం ఇంటింటా కరపత్రాలు పంచారు.

ఫ్యూజ్ పెట్టెకు మూత ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పట్టణం మానోజీ చెరువు ప్రాంతంలోని విద్యుత్తు ఫ్యూజ్ పెట్టెకు అధికారులు మూత ఏర్పాటు చేయించారు. 'ఆదమరిస్తే.. ప్రమాదమే' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించి ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.

కాలువలో పూడిక తొలగింపు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: పి.మల్లవరం పరిధి ప్రధాన పంట కాలువలో పూడిక తొలగింపు పనులకు సోమవారం వీబీ జీ రామ్‌జీ పథకం శ్రామికులు శ్రీకారం చుట్టారు. ఫీల్డ్‌అసిస్టెంట్ మణి పర్యవేక్షించారు.

భీమేశ్వరాలయంలో పూజలు

తెలంగాణ విశ్రాంత కస్టమ్స్ చీఫ్ కమిషనర్ అరుణ్ కుమార్‌కు ఆశీర్వచనం ఇస్తున్న అర్చకులు

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట భీమేశ్వరాలయాన్ని తెలంగాణా విశ్రాంత కస్టమ్స్ చీఫ్ కమిషనర్ అరుణ్ కుమార్ దర్శించారు. సోమవారం ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. యోగలింగమూర్తి భీమేశ్వరుని, బాలాత్రిపురసుందరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నంది మండపంలో వారికి అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలు, ప్రసాదం అందజేశారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ అవసరం

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో పీడీ శివరామ్ ప్రసాద్

పిఠాపురం, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పాడా పీడీ డా. ఎన్.వి.శివరామ్ ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఠాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్, క్రికెట్, కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. విజేతలకు పీడీ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ధ్యాన్‌చంద్ కేవలం క్రీడాకారుడిగానే కాకుండా దేశభక్తితో మంచి వ్యక్తిత్వంతో పేరుతెచ్చుకున్నారన్నారు. అనంతరం స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రారంభించారు. ప్రిన్సిపల్ డా.పి.సుభాషిణి పాల్గొన్నారు.

పండగలా పవన్ కల్యాణ్ పుట్టినరోజు నిర్వహిస్తాం

మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి

పెద్దాపురం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను 2వ తేదీన పండుగలా నిర్వహిస్తామని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పిఠాపురంలోని ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ మైదానంలో నిర్వహించనున్న వేడుకలకు ప్రతి నియోజకవర్గం నుంచి బైక్ ర్యాలీలతో తరలిరావాలన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరుకానున్నారని, ఆరోజు జనసేన పార్టీ యువజన విభాగం గోడప్రతులు, లోగో ఆవిష్కరణ, యువతను ఉత్తేజపరిచే ప్రత్యేక గీతం ఆవిష్కరణ ఉంటాయన్నారు. సమావేశంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు పి.సత్తిబాబు, జానకీరాముడు, గున్నియ్య, కఠారి శ్రీను, రామకృష్ణ, దాసుశివబాబు, దివాకర్, వంగలపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం రేపు

తాళ్లరేవు, న్యూస్‌టుడే : సినీనటుడు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఈనెల 2వ తేదీన తాళ్లరేవు మండలం పి.మల్లవరం డీజీబీ కల్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వి.ఆర్.ఎన్.బి.ప్రసాద్ సోమవారం తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగే శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధనకు 'అక్షర ఆంధ్ర'

తాళ్లరేవు, న్యూస్‌టుడే: సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అక్షర ఆంధ్ర' కార్యక్రమాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో వెంకటరెడ్డి అన్నారు. తాళ్లరేవు మండల పరిషత్తు సమావేశ మందిరంలో సోమవారం రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో సర్జన్ అధ్యక్షత వహించారు. 352 మంది వాలంటీర్లకు 'అక్షర ఆంధ్ర'పై వెంకటరెడ్డి అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో రమణ, ఏవో సత్యనారాయణ, వెలుగు ఏపీఎం సరస్వతి, వీబీ జీ రామ్ జీ ఏపీవో తేజస్విని పాల్గొన్నారు.

ఇద్దరు విద్యుత్తు లైన్‌ఇన్‌స్పెక్టర్ల సస్పెన్షన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీఈపీడీసీఎల్ కాకినాడ డివిజన్, తాళ్లరేవు సెక్షన్ పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు లైన్‌ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేశారు. విధులు నిర్వహించే చోట నివాసం ఉండకపోవడం, వినియోగదారుల నుంచి విద్యుత్తు సేవలపై ప్రజాభిప్రాయ సేకరణలో ఫిర్యాదులు రావడంతో తాళ్లరేవు సెక్షన్ లైన్ ఇన్‌స్పెక్టర్ జి.దయానందం, ఇంజరం లైన్‌ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసశేఖర్‌లను సస్పెండ్ చేస్తూ కాకినాడ డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీరు ఎన్.ఉదయ్‌భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.

అడుగు వేయలేం.. వాహనం నడపలేం

గొల్లప్రోలు మండలం చేబ్రోలు శివారు అడవి పుంత దారి భారీ గుంతలతో అధ్వానంగా మారింది. చేబ్రోలు గ్రామ మధ్యలో బైపాస్ రోడ్డుకు దగ్గర మార్గంగా ఈ రోడ్డు ఉపయోగపడుతుంది. బురదమయంగా మారిన ఈ రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను మండల ఇంజినీర్ కృష్ణమోహన్ దృష్టికి తీసుకువెళ్లగా మరమ్మతులు చేయించేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

అపసవ్యం.. రాకపోకలు అస్తవ్యస్తం

పిఠాపురం కోటగుమ్మం సెంటర్ నుంచి ఉప్పాడ సెంటర్ వరకూ వన్ వే మార్గం ఉంది. ఈ దారిలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఎదురెదురుగా వచ్చిన వాహనాలు తప్పించుకునే క్రమంలో ట్రాఫిక్ సమస్యల తలెత్తి పాదచారులు, ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను సీఐ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా వాహనదారులకు అవగాహన కల్పిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం.

బాల్యం నుంచే ఆరోగ్యం ముఖ్యం

పెదపూడి, న్యూస్‌టుడే: విద్యార్థులు బాల్యం నుంచే ఆరోగ్యంగా పెరగాలని ఐసీడీఎస్ మండల విస్తరణాధికారి వి.వి.ఆరుణశ్రీ అన్నారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సోమవారం పెదపూడిలోని గౌతమ్ స్కూల్ విద్యార్థులకు పలు అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. పునాది దశలోనే క్రమశిక్షణ, ఆరోగ్య సూత్రాలు పాటిస్తే భవిష్యత్తంతా బాగుంటుందన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు మీవంతు సహకారం అందించాలని కోరారు. మహిళల రక్షణకు ఎన్నో చట్టాలు ఉన్నాయని చెబుతూ కొన్నింటిపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

మంత్రి సుభాష్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ మంగ, ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీ రాజశేఖరం

ఇంద్రపాలెం (కరప), న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాకినాడ గ్రామీణ మండలం ఇంద్రపాలెంలోని కన్వెన్షన్ హాల్‌లో సోమవారం రూరల్ ఏఎంసీ నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆయనతో పాటు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏఎంసీ ఛైర్మన్‌గా మాసుమేను మంగ, పాలక వర్గ సభ్యులతో మంత్రి ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం అన్నదాతలను అన్నివిధాలుగా మోసం చేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ పథకంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర, పూర్తిస్థాయిలో ఎరువులు అందించిందన్నారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ.. రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఏపీఎస్పీసీఆర్ ఛైర్మన్ వేటుకూరి సూర్యనారాయణరాజు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, రాష్ట్ర తెదేపా కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, కౌడా ఛైర్మన్ తలాటం సత్య, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డా.చప్పిడి వెంకటేశ్వరరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో చోరీలు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలో దొంగలు పెట్రేగిపోతున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో ఆదిత్య పాఠశాల సమీపంలో ఓ మహిళ మెడలో బంగారు గొలుసు గుర్తు తెలియని దుండగులు లాక్కెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు గోప్యంగా విచారిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం ఏకేపీఎం పాఠశాల వద్ద బండి బుల్లిరాజు వంతెనపై ప్లాస్టిక్ సీసాలు సేకరిస్తూ జీవనం గడిపే వ్యక్తి పర్సును ఇద్దరు యువకులు కొట్టేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు.

'దళితుల భూములు ఆక్రమిస్తున్నారు'

ఫిర్యాదు ఇస్తున్న ఏఐఎఫ్‌టీయూ నాయకులు

పిఠాపురం, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరంలో దళిత భూములను ఆక్రమించుకుంటున్నారని ఏఐఎఫ్‌టీయూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు ఆరోపించారు. సోమవారం పిఠాపురం పాడా అధికారులకు ఈ మేరకు ఫిర్యాదు చేశారు. అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ.. భూముల్లో అక్రమంగా ప్రవేశించి, దమ్ము చేయించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 53 ఏళ్లుగా దళితులు సదరు భూములు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగు చేపట్టక ఖాళీగా ఉంటే మహారాజా వారసులని కొందరు ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ మూర్తి, తాతపూడి లాజర్, కేసవరపు వీరన్న, గొర్ల శివ, నందిక సుబ్రహ్మమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు ఏర్పాట్లు

పందిరి రాట వేస్తున్న సీడీపీవో లక్ష్మి

రమణయ్యపేట (కరప): వినాయక చవితి రోజు రంగు రంగుల ప్రతిమలు కాకుండా పర్యావరణ హితంగా మట్టి గణపతినే పూజించాలని సీడీపీవో వై.లక్ష్మి సూచించారు. కాకినాడ గ్రామీణ మండలం రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో సోమవారం ఆమె వినాయక ఉత్సవాలకు పందిరిరాట వేశారు. కార్యక్రమంలో ఎ.రత్నప్రసాద్, ఎన్.వెంకటేశ్వరరావు, సత్యనారాయణచౌదరి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ రహిత సమాజానికి కృషి

వాకలపూడి (కరప): హెచ్ఐవీ రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ శాఖాధికారి డా.ఎస్.చలమయ్య కోరారు. కాకినాడ గ్రామీణ మండలం వాకలపూడిలో కార్మికులకు సోమవారం హెచ్ఐవీ, ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించారు. క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ పి.బాలాజీ, డా.కె.శ్రీరామ్, కె.వసంత, పి.సత్యగంగాధర్ పాల్గొన్నారు.

నియామకంపై హర్షం

జానీమోజేస్

సామర్లకోట, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన భాజపా నాయకుడు మైలాబత్తుల జానీమోజేస్ నియమితులయ్యారు. సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ భాషా కార్యాలయం నుంచి ఈ మేరకు ఉత్తర్వులు ఆయనకు అందాయి. దీంతో పలువురు నాయకులు అభినందించారు.

1100కు కాల్ చేయండి.. అర్జీల స్థితి తెలుసుకోండి

అర్జీదారులతో మాట్లాడుతున్న అధికారులు

పిఠాపురం, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌కు ఇచ్చిన అర్జీల ఏ స్థితిలో ఉన్నాయో తెలుసుకొనేందుకు 1100కు కాల్ చేయవచ్చని పాడా పీడీ డా.ఎన్.వి.శివరామ్ ప్రసాద్ తెలిపారు. సోమవారం పిఠాపురంలోని పాడా కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. రెవెన్యూ 05, పురపాలిక 08, పంచాయతీరాజ్ 08, పోలీసు 04, జలవనరులు 02, ఇతర శాఖలకు 08 అర్జీలు వచ్చాయి. వాటిని ఆన్‌లైన్ చేసి అర్జీదారులకు రసీదులు ఇచ్చారు. పరిశీలించి తగిన పరిష్కారం చూపాలని, ఇబ్బందులున్నా అర్జీలకు బాధితులతో సంతకాలు చేయించుకుని ముగించొద్దని సిబ్బందిని హెచ్చరించారు. ఏపీడీ వసంత మాధవి, కమిషనర్ రాజేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనం జమ కాలేదు

మాది పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువు కాలనీ. ఇద్దరు పిల్లలున్నారు. రెండేళ్లుగా తల్లికి వందనం జమ కావడం లేదు. గతంలో 300 యూనిట్లు పైగా విద్యుత్తు బిల్లు చెల్లిస్తున్నట్లు అధికారులు చెప్పారు. విద్యుత్‌శాఖ, సచివాలయానికి వెళ్లి చూపిస్తే 180 యూనిట్లకు మించి లేదని ధ్రువీకరించారు. అయినా ఈ ఏడాదీ పథకం వర్తించలేదు. దీంతో పిల్లల చదువులకు ఇబ్బంది పడాలి వస్తోంది. – గన్ని జయలక్ష్మి

దారి మూసేస్తున్నారు

మాది కొత్తపల్లి మండలం కొండెవరం. పలువురం శెట్టిబలిజ కాలనీ వద్ద స్థలాలు కొనుక్కుని 30 ఏళ్లుగా నివాసం ఉంటున్నాం. మా ఇళ్లకు వెళ్లే వంతెన గతంలో కూల్చేశారు. అధికారుల సహకారంతో మళ్లీ ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పుడు కొందరు మాపై కక్షగట్టి కాలనీ వెళ్లే మార్గం మూసేసేలా ఆలయం కట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.
– పెంకే వీర వెంకట సత్యనారాయణ

బిల్లులు చెల్లించడం లేదు

మాది పిఠాపురం. 25 ఏళ్లుగా పురపాలికలో గుత్తేదారుగా పనిచేస్తున్నా. వైకాపా హయాంలో నేను వైఎస్సార్ గార్డెన్స్‌లో రూ.7 లక్షలతో రోడ్డు వేశా. దాని బిల్లులు గతంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఎంబుక్‌లు చేయించుకుని తీసుకున్నారు. దీనిపై కోర్టులో కేసు సైతం వేశా. పురపాలిక అధికారులు పారిశుద్ధ్య పనుల కోసం పొక్లెయిన్ పెట్టి రెండు గంటల పని చేసి 5 గంటలు రాసుకుని బిల్లులు కాజేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలి.
– సూరవరపు సత్తిరాజు

వన్నెపూడిలో బాల్య వివాహం • వన్‌స్టాప్ సెంటర్‌కు బాలిక

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: బాల్య వివాహం జరిగిందనే సమాచారం మేరకు అధికారులు సోమవారం గొల్లప్రోలు మండలం వన్నెపూడి చేరుకుని పరిశీలించారు. పదో తరగతి చదువుతున్న పిఠాపురానికి చెందిన బాలికకు, వన్నెపూడికి చెందిన 29 ఏళ్ల యువకుడితో వివాహం జరిగినట్లు గుర్తించారు. బాలిక, యువకుడి తల్లిదండ్రులు, గ్రామపెద్దలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రెండు కుటుంబాల తల్లిదండ్రులు, బంధువులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాలిక విద్యకు ఎటువంటి ఆటంకం కలిగించబోమని అంగీకారపత్రాలు తీసుకున్నారు. ఆమెతో ప్రత్యేకంగా మాట్లాడగా.. తనకు ఇష్టం లేకుండా వివాహం చేశారని, చదువు కొనసాగించాలనుకుంటున్నట్లు తెలిపింది. దీంతో ఆమెను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట వర్చువల్ విధానంలో హాజరుపరిచారు. వారి సూచనల మేరకు బాలిక రక్షణ, వసతి నిమిత్తం కాకినాడలోని వన్‌స్టాప్ సెంటర్‌కు తరలిస్తున్నట్లు జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి తెలిపారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీహెచ్ లక్ష్మి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకట్రావు ఆదేశాల మేరకు పిఠాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో మోకా శ్రీకళ, రెవెన్యూ, పంచాయతీ, పోలీస్, ఇతరశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవలు ప్రశంసనీయం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: విద్యారంగంలో యామినీ ప్రసాద్ అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు అధికారులు, ఉపాధ్యాయులు కొనియాడారు. గొల్లప్రోలు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పదవీ విరమణ చేసిన కె.యామినీ ప్రసాద్ దంపతులను ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు సోమవారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయినిగా ఆమె అందించిన సేవలను కొనియాడారు. హెచ్ఎం ఓరుగంటి పాపారావు, విశ్రాంత హెచ్ఎం సూర్యప్రకాశరెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటు బస్సు ఢీకొని వైద్యారోగ్యశాఖ ఉద్యోగి మృతి

యాళ్ల శేఖర్

కరప, న్యూస్‌టుడే: టూరిస్ట్ బస్సు ఢీకొని వైద్యారోగ్యశాఖ ఉద్యోగి మృతి చెందిన ఘటన ఇది. ఎస్సై తోట సునీత తెలిపిన వివరాల మేరకు.. కాకినాడ వెంకట్‌నగర్‌కు చెందిన యాళ్ల శేఖర్(54) కె.గంగవరం మండలం కుందూరు పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం స్నేహితులతో కలిసి పెనుగుదురులోని మూన్‌లైట్ దాబా వద్దకు బిర్యాని తినేందుకు వచ్చారు. ఇదిలా ఉండగా సిరిపురానికి చెందిన పలువురు టూరిస్ట్ బస్సులో కాకినాడ భానుగుడి సెంటర్‌లో వివాహానికి హాజరై తిరుగు ప్రయాణమయ్యారు. బస్సు దాబా వద్దకు వచ్చేసరికి అదే సమయంలో ఇంటికి వెళ్లేందుకు దాబాలో నుంచి తన ద్విచక్రవాహనంపై రోడ్డు దాటుతున్న శేఖర్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన భార్య సూర్యకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాలిక అదృశ్యం

కరప, న్యూస్‌టుడే: కరపకు చెందిన బాలిక(16) అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.సునీత తెలిపారు. కరపలోని సూర్యారావుపేటకు చెందిన బాలిక సోమవారం పక్క వీధిలో ఉండే బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ఫిన్లాండ్‌లో విద్యావ్యవస్థ పరిశీలన

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు

తొండంగి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఆధ్వర్యంలో గడ్డిపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు బొబ్బాది ప్రవీణ్‌కుమార్ ఇటీవల ఫిన్లాండ్ పర్యటనకు వెళ్లి అక్కడ విద్యావ్యవస్థను పరిశీలించి తిరిగొచ్చారు. సోమవారం పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన్ను సత్కరించారు. ఫిన్‌లాండ్‌లో విద్యావ్యవస్థ అంతా ప్రభుత్వ పరంగానే ఉంటుందని వివరించారు.

వేద 2కె26 పోస్టర్ విడుదల

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో వేద2కె26 పోస్టర్‌ను విడుదల చేసినట్లు డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 11, 12 తేదీల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు, పరిశోధనా తదితరాలను విద్యార్థుల్లో ప్రోత్సహించేందుకు ఏటా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పరుగు పోటీలో సత్తాచాటిన విద్యార్థి

జగ్గంపేట గ్రామీణం: 100మీటర్ల పరుగు పందెంలో తమ విద్యార్థి సత్తాచాటి బహుమతి గెలుచుకున్నట్లు డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ చెన్నారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాలలో 11 కళాశాలల విద్యార్థులకు పరుగుపందెం, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్ పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో లోవకుమార్ 100 మీటర్ల పరుగు పందెంలో మొదటిస్థానాన్ని గెలుచుకున్నట్లు తెలిపారు.

భూ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

ఎమ్మెల్యే నెహ్రూకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

జగ్గంపేట గ్రామీణం: జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ భూ సమస్యలపై తిరిదే, పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవదాయ ధర్మదాయశాఖ అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. బుల్లిరాజు, బుల్లిఅబ్బు, అచ్చారావు, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారమివ్వాలి

రైతులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రతినిధుల బృందం

ప్రత్తిపాడు, (ఏలేశ్వరం), న్యూస్‌టుడే: ప్రత్తిపాడు మండలంలో సుబ్బారెడ్డి సాగర్‌ను సోమవారం కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకర రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు, ఐసీసీ సభ్యుడు ఉమ్మిడి వెంకట్రావు, పీసీసీ సభ్యుడు దడాలకోట శ్రీను బృందం సోమవారం సందర్శించింది. సాగర్‌లో నీరు లేకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను వారు అడిగి తెలుసుకున్నారు. సుబ్బారెడ్డి సాగర్‌లో నీరు లేక, పంటలు సాగర్ కాలువలు లేక ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.25 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు.

వైద్య రంగానికి ప్రాధాన్యం: దివ్య

వేమవరంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దివ్య

తొండంగి, న్యూస్‌టుడే: మారుమూల గ్రామాలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే దివ్య అన్నారు. వేమవరంలో రూ.36 లక్షలతో నిర్మిస్తున్న విలేజ్ హెల్త్ క్లినిక్‌కు సంబంధించిన శిలాఫలకాన్ని సోమవారం ఆవిష్కరించారు. పీహెచ్‌సీ వైద్యులు శిరీష ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. నాయకులు రాజేష్, రమణ, తహసీల్దార్ కాంతారావు పాల్గొన్నారు.

'పోలవరం'తో సస్యశ్యామలం

తుని, న్యూస్‌టుడే: అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్మించిన 'పోలవరం ప్రాజెక్టు'తో అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. పాయకరావుపేటలో 2న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా జరిగే 'జలహారతి' కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గం నుంచి 6 వేల మంది సభకు వెళ్లేలా 100 ప్రత్యేక వాహనాలు సిద్ధం చేస్తున్నామన్నారు. నాయకులు కొత్త కొండబాబు, పోతుల మోహన్‌రావు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఎర్రా వేణుగోపాలరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఒకటో తేదీ.. పండగ రోజు

● ఈ నెలలో కొత్త పింఛన్లకు అవకాశం

గండేపల్లి,న్యూస్‌టుడే:

గత ప్రభుత్వంలో కొందరికి పింఛన్లు అందితే, మరికొందరు నిజమైన అర్హులకు అందని పరిస్థితి. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు కొంచెం, కొంచెం పెంచి ఇస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీ ఇచ్చిన ప్రకారం పెంచిన పింఛన్లు లబ్ధిదారులకు అందజేసింది. అప్పటి నుంచి నేటి వరకు ప్రతి నెల 1న సచివాలయ, గ్రామస్థాయి అధికారులతో అర్హులైన వారికి ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు.

మండలం	పంచాయతీ	లబ్ధిదారులు	నగదు (రూ.లలో)	కొత్త స్పౌజ్ పింఛన్లు
జగ్గంపేట	16	11,740	5,20,00,500	16
గండేపల్లి	18	8,169	3,58,18,500	13
కిర్లంపూడి	19	10,772	4,82,96,500	13

గతానికి వర్తమానానికి ఇదీ తేడా

గత ప్రభుత్వంలో రూ.2వేలు ఉన్న పింఛన్‌ను వృద్ధులు, డప్పు కళాకారులకు ఏడాదికి రూ.250 చొప్పున పెంచుతూ ఐదేళ్లు పూర్తయ్యేనాటికి రూ.3 వేలు అందజేసేవారు. దివ్యాంగులకు రూ.4 వేలు అందజేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధులు, డప్పు కళాకారులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు హామీ ఇచ్చిన ప్రకారం రూ.4వేలు చొప్పున అందజేస్తున్నారు. దివ్యాంగులకు ఆరువేలు, డయాలసిస్ రోగులకు రూ.10వేలు, మంచంపైనే ఉంటూ ఇతరులపై ఆధారపడిన వారికి రూ. 15వేలు అందజేస్తున్నారు.

జడ్.రాగంపేట సచివాలయంలో పింఛన్ల పంపిణీపై సచివాలయ సిబ్బందితో సమావేశమైన కార్యదర్శి

గరిష్ఠంగా మూడు నెలల పింఛను ఒకేసారి తీసుకోవచ్చు

లబ్ధిదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లిన, ఏదైనా సమస్యతో పింఛను తీసుకోకున్నా, మూడు నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటును లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం కల్పించింది. ఒకటో తేదిన సెలవు వస్తే ముందు రోజే లబ్ధిదారులకు అందజేస్తున్నాం.

– చంద్రశేఖర్, ఎంపీడీవో, జగ్గంపేట

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ముక్కొల్లు గ్రామంలో జీర్ణోద్ధారణకు గురైన విజయ గణపతి ఆలయాన్ని పునర్నిర్మించేందుకు గ్రామస్థులు సంకల్పించారు. గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న విజయ గణపతి ఆలయాన్ని సుమారు రూ. 30లక్షలు ఖర్చుతో సుందరంగా నిర్మించేందుకు సోమవారం గ్రామస్థులు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మను బస్వా వీరబాబు పాల్గొన్ని భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి జ్యోతుల రాంబాబు, ఆలయ నిర్మాణ స్థపతి వర్మ గ్రామపెద్దలు పాల్గొని స్వామివారి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామస్థుల విరాళాలతో స్వామివారి ఆలయం నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అన్నవరంలో 4న సామూహిక వరలక్ష్మి వ్రతం

ప్రత్తిపాడు, (ఏలేశ్వరం): సెప్టెంబర్ 4న శుక్రవారం ఉదయం 9 గంటలకు అన్నవరం దేవస్థానంలో సామూహిక వరలక్ష్మి దేవి వ్రతాలు జరుగుతాయని సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు అన్నారు. వ్రత కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. ప్రత్తిపాడు, ధర్మవరం గ్రామాల్లో సోమవారం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు.

శంఖవరం: మండలంలోని కత్తిపూడి 10వ వార్డులో వినాయక చవితి ఉత్సవాలకు సోమవారం పందిరిరాట వేశారు. పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు మహిళలు పాల్గొన్నారు. తొమ్మిది రోజులు పాటు ఉత్సవాలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ముక్కొల్లులో శంకుస్థాపన చేస్తున్న ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మను బస్వా వీరబాబు తదితరులు

కోటనందూరు: కె.ఓ.అగ్రహారంలోని పశ్చిమ ముఖ విద్యాశంకరస్వామి ఆలయంలో అర్చకుడు దుర్గాప్రసాద్ సోమవారం పూజలు నిర్వహించారు. కోటనందూరులోని భోగలింగేశ్వరస్వామి, బొద్దవరంలోని శివాలయాల్లో అభిషేకాలు చేసి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అపర భగీరథుడు చంద్రబాబు

● పెద్దనాపల్లిలో పోలవరం ఇంజినీర్లకు సత్కారం

పోలవరం కాలువ వద్ద ఇంజినీర్లతో ఎమ్మెల్యే సత్యప్రభ, నాయకులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు అపర భగీరథుడని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. గోదావరి జలాలు పోలవరం ద్వారా అనకాపల్లికి వెళ్తున్న సందర్భంగా సోమవారం ఏలేశ్వరం మండలంలోని పెద్దనాపల్లిలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2న ఎడమ కాలువ ద్వారా గోదావరి నీటిని మళ్లించే కార్యక్రమానికి సీఎం వస్తున్నారని, నియోజకవర్గంలోని శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ప్రాజెక్టు సత్వర పూర్తికి కృషి చేస్తున్న ఈఈ శ్రీనివాసరావుతో పాటు 15 మంది ఇంజినీర్లను ఎమ్మెల్యే, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, జ్యోతుల పెదబాబు, మేడిశెట్టి బాబీ, పెంటకోట మోహన్ సత్కరించారు.

ప్రగతిలో నియోజకవర్గం ముందుండాలి: ఎమ్మెల్యే

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధిపరంగా ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని ముందు వరుసలో ఉంచేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. రూ.కోటి విలువైన పనులకు సోమవారం ఆమె ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సత్యప్రభకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు పాఠశాల అదనపు తరగతి గదులు, స్వర్ణ గ్రామ భవనాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామంలో రూ.22 లక్షలతో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ.. పెద్దనాపల్లికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి తక్షణ పరిష్కారం చూపుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, నాయకులు మేడిశెట్టి బాబీ, అలమండ చలమయ్య, పెంటకోట మోహన్, బుద్ధ ఈశ్వరరావు, సూర్యప్రకాష్, సుంకర సత్తిబాబు, చిక్కాల లక్ష్మణరావు, యాళ్ల జగదీష్, అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాల ప్రదర్శన

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: రానున్న పంచాయతీ ఎన్నికలకు మండల పరిధిలోని 23 పంచాయతీల్లో 256 వార్డులు ఉన్నాయి. వీటిలో మొత్తం 272 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రవికుమార్ వర్మ తెలిపారు. సోమవారం పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ఆయా పంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించారు. ఇదిలాఉండగా గత మూడు దఫాలకు ఎన్నికలు నిర్వహించని ఎస్.అన్నవరం, తాళ్లూరు, రేఖవానిపాలెం, కుమ్మరిలోవ గ్రామాల్లో కోర్టు కేసులు కొట్టివేయడంతో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కోటనందూరు: మండలంలోని పోలింగ్ స్టేషన్ల జాబితా తుది ప్రచురణ ధ్రువీకరించడమైందని సోమవారం ఎంపీడీవో పి.వెంకటనారాయణ అన్నారు. 17 పంచాయతీలకు సంబంధించిన 174 పోలింగ్ స్టేషన్ల తుది జాబితా ప్రచురణను ప్రజల సమాచారార్థం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డునందు ప్రదర్శించారన్నారు.

ఎస్.అన్నవరంలో జాబితాను ప్రదర్శిస్తున్న సచివాలయ సిబ్బంది

గండేపల్లి: మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లోనూ పోలింగ్ బూత్‌ల తుది జాబితా అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీవో హరికృష్ణ సత్యరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 192 పోలింగ్ కేంద్రాల జాబితాను మండల కార్యాలయంతో పాటుగా, గ్రామ పంచాయతీ, గ్రామంలోని రెండు ముఖ్యమైన ప్రాంతాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

కిర్లంపూడి: ముసాయిదా 232 పోలింగ్ కేంద్రాల తుది జాబితాను సోమవారం మండలపరిషత్ కార్యాలయలయంతోపాటు, 19 గ్రామపంచాయతీలలో ప్రదర్శనగా పెట్టినట్లు ఎంపీడీవో బి.హరికృష్ణ సోమవారం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు ఎదుర్కొంటున్న సమస్యలను మా దృష్టికి తీసుకురావొచ్చు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరిస్తాం.

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 గండేపల్లి: 79950 67052

సమస్య: మల్లేపల్లి ఉన్నత పాఠశాల పక్కన ఉన్న పంట కాలువలో చెత్తా, చెదారం వేస్తున్నారు. ఈ కాలువ నుంచి వచ్చే దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– వెంకట్రావు, స్థానికుడు

సమాధానం: పంట కాలువను ప్రతి వారం శుభ్రం చేయిస్తున్నాం. మళ్లీ మురుగు, చెత్తా తొలగించి పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం,

– గంగాధర్ కార్యదర్శి మల్లేపల్లి

– న్యూస్‌టుడే, గండేపల్లి

క్యూఆర్ కోడ్ స్కాన్‌తో సమస్యలు

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీలర్లు

కోటనందూరు, న్యూస్‌టుడే: రేషన్ కార్డుదారులకు పంపిణీ చేసే బియ్యం బస్తాలపై నూతనంగా ఏర్పాటు చేసే క్యూ ఆర్ కోడ్ విధానంతో సమస్యలు ఎదుర్కొంటామని రేషన్ డీలర్లు అన్నారు. ఈ విషయమై కోటనందూరులోని మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. మండల లెవల్ స్టాక్ పాయింట్ నుంచి కార్డుదారునికి బియ్యం అందించే వరకూ జరిగే ప్రక్రియలో రెండుసార్లు క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేయడం వల్ల పని భారం, సమయం వృథా, సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, ఈ విధానాన్ని ఒకసారి సమీక్షించాలని కోరారు. పౌరసరఫరాల గోదాములోనే బియ్యం బస్తాలకు స్కాన్ చేయాలన్నారు. అనంతరం కమీషన్ పెంచాలని డిమాండ్ చేశారు. సాయి, జోగిబాబు, రమణమూర్తి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీ ఉద్యోగి ఆత్మహత్య

రాంబిల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలిలోని (సెజ్) నవోపోర్ ఫార్మా కంపెనీలో కెమిస్టుగా పనిచేస్తున్న పి.నాగేశ్వరరావు (48) సోమవారం ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడని సీఐ సీహెచ్.నరసింగరావు చెప్పారు. ఏలేశ్వరానికి చెందిన ఈయన కొంతకాలంగా కంపెనీలో పనిచేస్తున్నాడని తెలిపారు. కుటుంబంతో ఎలమంచిలిలో నివాసం ఉంటున్న నాగేశ్వరరావు సోమవారం విధులకు హాజరై మధ్యాహ్నం కంపెనీ ఆవరణలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. పోలీసులు కంపెనీకి చేరుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

క్రీడామైదానం కాదు..తటాకమిది..!

పచ్చగా కనిపిస్తున్నది పొలం అనుకుంటే పొరబడినట్లే. ఎ.కొత్తపల్లి సమీపంలో ఉన్న కోమటి చెరువు, దీని పరిధిలో వంద ఎకరాల ఆయకట్టు ఉంది. ఇది నిత్యం నీటితో కలకలలాడేది.. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక వెలవెలబోతుంది. అటుగా వెళ్లేవారంతా పచ్చగా క్రీడా మైదానంలా కనిపిస్తుందని చర్చించుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, తొండంగి

నీరు లేక.. సాగు కానరాక..

చెరువులు, కాలువలతో పాటు వేల ఎకరాలకు సాగునీరు అందించే తాండవ జలాలు అడుగంటిపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. తుని మండల పరిధిలోని సుమారు 3 వేల ఎకరాలకు పైగా తాండవ ఆయకట్టు ఉంది. వానలు లేక తాండవ ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గిపోయింది. పొలాలు బీడుభూములను తలపిస్తున్నాయి.

– న్యూస్‌టుడే, తుని గ్రామీణం

నియంత్రిక నిర్వహణ ఇలాగేనా..?

తుని పట్టణం కొత్తపేట ఈగలవారి వీధి చివర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. నిర్వహణ లోపంతో కొంతకాలంగా తుప్పలు పెరిగి పూర్తిగా ట్రాన్స్‌ఫార్మర్‌ను చుట్టుముట్టాయి. ఈదురుగాలులు, వర్షాలకు తీగల నుంచి నిప్పురవ్వలు పడుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుని

వ్యవసాయశాఖ సూచనలను రైతులు పాటించాలి

తొండంగి: మండలంలో పూర్తి స్థాయిలో వర్షాలు లేక వేసిన నాట్లు ఎండుతున్నాయి. దీనిపై ఈనాడు పత్రికలో సోమవారం 'నారు ఉంది నీరే లేదు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి ఏవో పద్మశ్రీ స్పందించారు తొండంగి మండలంలో 12,500 వరి సాగు విస్తీర్ణం ఉండగా కేవలం 4,515 ఎకరాల్లో మాత్రమే వరి సాగైంది. జూన్ నుంచి ఆగస్టు వరకు అనుకున్న స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదు. దీంతో నాట్లు వేయకూడదని ముందే సూచించాం. కొందరు నాట్లు వేశారు. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించాలన్నారు.

అనుమానిత వ్యక్తుల సమాచారం తెలపాలి

మాట్లాడుతున్న సీఐ తిరుపతిరావు

జగ్గంపేట, గ్రామీణం, కిర్లంపూడి, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నా, అనుమానిత వ్యక్తులు సంచరించినా పోలీసులకు తెలపాలని సీఐ తిరుపతి రావు అన్నారు. గోవిందపురంలో కూలీలకు, గెద్దనాపల్లిలో సోమవారం రాత్రి పల్లెనిద్రలో భాగంగా చట్టాలు, గంజాయి, డ్రగ్స్‌తో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ.. మత్తు జీవితాలను నాశనం చేయడమే కాకుండా ఇతరులకు హాని కలిగిస్తుందన్నారు. అపరిచితులు చేసే ఫోన్లు ఎత్తవద్దని పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్సైలు రఘునాధరావు, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

మీరు అందించిన సేవలు ఆదర్శం

తుని, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలిగా సుదీర్ఘకాలం సేవలందించిన ఎస్.అన్నపూర్ణ ఆదర్శనీయులని డీసీహెచ్ ఎస్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ మహేశ్వరరావు అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఆమెకు పట్టణంలోని సిద్ధార్థ కల్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. ప్రముఖ వైద్యులు కెవి దుర్గాదాస్, తిరుమలాదేవి, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తుని గ్రామీణం: నిబద్ధతతో పని చేయడం ప్రభుత్వ ఉద్యోగులు లక్ష్యంగా పెట్టుకోవాలని తద్వారా ఉద్యోగులు, ప్రజలకు మేలు జరుగుతుందని తెదేపా మండల అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అన్నారు. పంచాయతీరాజ్ డీఈ శివాజీరావు, రాపాక, ఎస్.అన్నవరం పంచాయతీ కార్యదర్శులు రాజుబాబు, శేషగిరి పదవీవిరమణ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సిబ్బంది వారిని ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో రవికుమార్ వర్మ మండల పరిషత్తు సిబ్బంది పాల్గొన్నారు.

అన్నపూర్ణ దంపతులను సన్మానిస్తున్న వైద్యులు, సిబ్బంది

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో సోమవారం ముగ్గురు ఉద్యోగులు పదవీవిరమణ చేశారు. ఏఈవో పాలంకి జగ్గారావు, పర్యవేక్షణాధికారి పర్వత నరసింహారావు, జూనియర్ అసిస్టెంటు మురాలశెట్టి రామకృష్ణలు పదవీవిరమణ చేయగా వీరిని ఛైర్మన్ రోహిత్, ఈవో చక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు కామర్స్ చిరంజీవిరావు, పర్వత సురేష్‌లు, ఉద్యోగులు సత్కరించారు.

ఏలేశ్వరం: విశ్రాంత ఉపాధ్యాయుడు సమాజహితానికి పాటుపడాలని తెదేపా మండల అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు అన్నారు. లింగంపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన కోసూరి ప్రభాకరరావు సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. అభినందన కార్యక్రమంలో నాయకులు పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరుడు పాల్గొని మాస్టారుని సత్కరించారు.

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 33/2018 in O.S. 17/2016

Between:
శిడగం సత్యవతి ..Decree Holder
Vs
1. మజ్జి భాస్కరరావు
2. మజ్జి నాగమణి ..Judgement Debtors

వేలం ప్రకటన

పై నంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని ది.17-09-2026న ఉదయం గం॥ 10.30 నిమిషముల లగాయితు పై కోర్ట్‌లో శ్రీమతి తెలనాకుల నారాయణమ్మ గారి పేరున వున్న రిజిస్టర్డ్ తనఖాకు లోబడి వేలం వేయబడును. కావలసిన వారు D.Hr. తరపు అడ్వకేట్ వారి ఆఫీస్ నందు గాని లేక పై కోర్టులో గాని వివరములు తెలుసుకొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, ప్రత్తిపాడు సబ్‌రిజిస్ట్రార్ పరిధిలో గల ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం టౌన్, దిబ్బలపాలెం, సర్వేనెంబర్ 206/1లో గల డోరు నెంబర్ 11-76/B (పాత డోరు నెంబర్ 11-76) గల 124 1/2 చదరపు గజములలో గల డాబా ఇల్లు మరియు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** పంచాయతీ రోడ్ - 40 అడుగులు, **దక్షిణం:** కోరాడ నరసింహమూర్తి గారి ఇల్లు - 28 అడుగులు, **పడమర:** కిలారి రాములు గారి ఇంటికి, షెడ్యూల్ ఆస్తికి మందడి గోడ - 40 అడుగులు, **ఉత్తరం:** షెడ్యూల్ ఆస్తికి, కిలారి రాములు గారికి జాయింట్ డ్రెయిన్ - 28 అడుగులు.

సదరు హద్దుల మధ్యస్థమైన ఇల్లు, ఖాళీ స్థలము అన్ని విధములైన ఈజిమెంటరీ హక్కులతో సహా.

D.Hr. కిమ్మత్తు : Rs.10,00,000/-
అమీనా కిమ్మత్తు : Rs.30,00,000/-
J.Drs. కిమ్మత్తు : తెలుపలేదు.

దారా శ్రీనివాస్, అడ్వకేట్,
సుభాష్ స్ట్రీట్, జగ్గంపేట, సెల్: 98482 22455

సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

కిర్లంపూడి: రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లా పమిడిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో కిర్లంపూడి భారతీయ విద్యాకేంద్రం విజ్ఞానభారతి విద్యార్థిని దాసరి శాలిని 100, 200, 400 మీటర్లు పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి మూడు బంగారు పతకాలు సాధించినట్లు ప్రధానాచార్యులు గాడి శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాద్‌లో సెప్టెంబరు 5 నుంచి నిర్వహించే సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీలకు శాలిని ఎంపికైనట్లు ఆయన తెలిపారు. బంగారు పతకం సాధించిన శాలిని, ఇతర బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను భాజపా మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు, కళాశాల ప్రధానాచార్యులు గాడి శ్రీనివాసరావు అభినందించారు.

పీజీఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కోటనందూరు: ప్రతి సోమవారం మండలం రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించే పీజీఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజు అన్నారు. కోటనందూరులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు.

అవీ ఇవీ అన్నీ

దేశం గురించి తెలుసుకోండి

తుని పట్టణం, న్యూస్‌టుడే: భారత్ వికాస్ పరిషత్ (భావిప) ఆధ్వర్యంలో విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ రాత పరీక్ష నిర్వహించారు. పట్టణంలోని 17 పాఠశాలల్లో జరిగిన 'భారత్‌కో జానో' (భారతదేశం గురించి తెలుసుకోండి) పోటీల్లో జూనియర్స్, సీనియర్స్ 1,160 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భావిప అధ్యక్షుడు గాజుల వేణుగోపాల స్వామి, కోశాధికారి నెల్లిపూడి రాజబాబు, కన్వీనర్ డీవీఎల్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేతల పరామర్శ

శంఖవరం: కాకినాడ జిల్లా టిఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు కంచిబోయిన శ్రీను తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, నియోజకవర్గ నేత మేడిశెట్టి సూర్యకిరణ్ సోమవారం కత్తిపూడిలో శ్రీను ఇంటికి వెళ్లి పరామర్శించారు.

నిరసన తెలుపుతున్న పేదలు

దళితుల భూములను లాక్కోవద్దు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో సర్వే నంబరు 4-3లోని 18.17 ఎకరాల ల్యాండ్‌సీలింగ్ భూమిని ఎన్నో ఏళ్లుగా దళిత కుటుంబాలు సాగుచేసుకుంటున్నాయని, ఈ స్థలంలో సోలారు ప్లాంటు ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం తగదని సోమవారం కలెక్టరేట్ వద్ద సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. భూములు ఖాళీగా ఉన్నాయని ప్రత్తిపాడు రెవెన్యూ అధికారులు తప్పుడు నివేదికలిచ్చారని ఆరోపించారు. దళితులు ఉద్యమం చేసి ఈ భూమిని స్వాధీనం చేసుకుని సాగు చేసుకుంటున్నారన్నారు. కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఏగుపాటి అర్జునరావు, మానుకొండ లచ్చబాబు, గొడుగు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

కాకినాడ జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు (ప్రొసీడింగ్స్ ఆర్.సి. నెం. 1535/2024A, తేది: 08-07-2026), రాజపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (PACS) నందు జరిగిన ఆర్థిక అవకతవకలు మరియు నిధుల దుర్వినియోగంపై A.P.C.S. చట్టం 1964, సెక్షన్ 51 కింద విచారణ జరుగుతోంది. సంఘ రికార్డుల్లోని అప్పుల వివరాలు, బకాయిల నిర్ధారణపై సభ్యుల అభ్యంతరాలు, లిఖితపూర్వక వాంగ్మూలాలు స్వీకరించేందుకు రుణాలు తీసుకున్న వారందరికీ ఇప్పటికే నోటీసులు పంపడం జరిగింది. గ్రామాల వారీగా నిర్ణయించిన విచారణ తేదీల వివరాలు కింద ఇవ్వబడ్డాయి.

విచారణ షెడ్యూల్:

క్రమ సంఖ్య	గ్రామం పేరు	విచారణ తేది
1	రాజపూడి	02-09-2026 & 03-09-2026
2	గోవిందపురం	07-09-2026
3	J.కొత్తూరు & మన్యంవారి పాలెం	08-09-2026
4	భూపతిపాలెం, బూరుగుపూడి, గుర్రప్పాలెం, జగ్గంపేట, కాకినాడ, కాండ్రేగుల, మల్లిశాల, రామవరం, సాపుర్లకోట, సిరిపురం, తిరుమలాయపాలెం, తిరుమాలి, ఎర్రవరం	09-09-2026

విచారణ నిర్వహించు సమయము మరియు ప్రదేశము: ఉదయం గం 11.00ల నుండి మధ్యాహ్నం గం 01.00ల వరకు ది రాజపూడి P.A.C.S సొసైటీ కార్యాలయం వద్ద

కావున, అప్పు బకాయిలకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత ఆధారాలు/రుజువులతో పైన తెలిపిన తేదీలలో స్వయంగా విచారణాధికారి ఎదుట హాజరై లిఖితపూర్వక వాంగ్మూలం ఇవ్వవలసిందిగా కోరడమైనది.

సం/- **బి.ఎన్.శివకుమార్**
సబ్-డివిజనల్ సహకార అధికారి, ప్రత్తిపాడు మరియు
సెక్షన్ 51 విచారణ అధికారి, ది రాజపూడి పి.ఎ.సి.ఎస్

(c) eenadu